


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం




సంపుటి 27, సంచిక: 34 | గురువారం | 18-07-2024 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00



ప్రజాపక్షం
గురువారం, జులై 17

# లక్ష్యాలు అనంతం.. కేటాయింపులు నామమాత్రం !

ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చూపడంలో కేంద్రంలోని బిజెపి సర్కారుకు గొప్ప నైపుణ్యం ఉంది. గత పదేళ్లలో, ప్రతి ఏటా చేసిన ప్రకటనలు, నిర్ణయించిన లక్ష్యాలు. చేసిన హామీలకు, బడ్జెట్‌లో జరుగుతున్న కేటాయింపులకు ఎక్కడా పొంతన లేకుండా పోతున్నది. బడ్జెట్ సమావేశాల తేదీని ప్రకటించిన వెంటనే, ఎంతో కొంత మంచి జరగకపోతుందా? అంటూ ఆశగా ఎదురుచూడడం, తీరా బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు, అందులో పేర్కొన్న అంశాలను చూసి నిట్టూర్చడం సామాన్యుడికి ఆనవాయితీగా మారింది. ఈనెల 23న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, మరోసారి అన్ని వర్గాల ప్రజల్లో మళ్లీ ఉత్కంఠ తారస్థాయికి చేరింది. కేంద్ర బడ్జెట్ అనేది ఆర్థిక వ్యవస్థ పనితీరుపై ఆధారపడిన బ్లూప్రింట్. దేశ ఆర్థికాభివృద్ధికి, అభివృద్ధికి ఒక రోడ్ మ్యాప్. 2024–25 ఆర్థిక సంవత్సరానికి ఉద్దేశించిన ఈ బడ్జెట్‌పై దలాల్ స్ట్రీట్‌లోని స్టార్టప్ వ్యవస్థాపకుడి నుంచి చిరు వ్యాపారి వరకూ.... ఉద్యోగస్థుల నుంచి నిరుద్యోగుల వరకూ... పొలాలు దున్నే రైతన్న నుంచి మగ్గంపై పని చేసే నేతన్న వరకూ... బిలియనీర్ల నుంచి రాజకీయ నాయకుల వరకూ.. ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోని అన్ని వర్గాల వారూ బడ్జెట్ వివరాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఉత్కంఠ ప్రదర్శిస్తుంటారు. దీనిని ఆసరాగా తీసుకొని మీడియాలో, ప్రత్యేకించి సోషల్ మీడియాలో లెక్కలేనన్ని వార్తా కథనాలు. అంతులేని అంచనాల ప్రభంజనాలు. ప్రభుత్వ పరంగానూ ఊహాగానాలకు ప్రాధాన్యమిచ్చే అంశాలే బయటకు వస్తుంటాయి. వీటిని ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ పెద్దలే 'లీక్' చేస్తుంటారన్నది బహిరంగ రహస్యం. కానీ, అనంతమైన లక్ష్యాలను ఏకరువుపెట్టి, నామమాత్రమే కేటాయింపులతో సరిపుచ్చడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. నీరసపడిన సామాన్యుడు, వచ్చే ఏడాది బడ్జెట్‌పై ఇప్పటి నుంచే మళ్లీ అంచనాలు, లెక్కలు మొదలు పెడతాడు. ఈసారి కూడా షరా మామూలే అనే అనుమానాలు ఎక్కువ. కానీ, ఎక్కడో ఓ చిన్న ఆశ. గత పదేళ్లలో ఎదురైన వైఫల్యాలను దృష్టింలో ఉంచుకొని, చేసిన పొరపాట్లను సరిదిద్దుకొని, మోదీ ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. గతంలో మాదిరి పార్లమెంటులో తిరుగులేని సంఖ్యాబలం లేనికారణంగా, ఆచితూచి అడుగు వేయక తప్పదన్న భావన ప్రతి ఒక్కరిలోనూ ఉంది. పదేళ్ల కాలంలో పారిశ్రామిక ఉత్పత్తుల విలువ అద్భుతంగా పెరిగినట్టు ప్రభుత్వం పలు సందర్భాల్లో ప్రకటించుకుంది. అదే నిజమైతే, అందుకు సమాంతరంగా ఉపాధి ఎందుకు పెరగలేదన్నది ప్రశ్న. యాజమాన్యాలు శ్రమ దోపిడీకి పాల్పడితే తప్ప, ఉపాధి పెరగకుండా, పారిశ్రామిక ఉత్పత్తి పెరగదనేది బహిరంగ రహస్యం. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) కొత్త పుంతలు తొక్కుతున్నదంటూ విపరీతమైన ప్రచారం జరుగుతోంది. కానీ, వాస్తవ పరిస్థితులు మాత్రం అంత గొప్పగా ఏమీ లేవు. ప్రపంచ బ్యాంకు నివేదికను అనుసరించి, 2014లో మన పారిశ్రామిక ఉత్పత్తి విలువ 307 బిలియన్ డాలర్లు, కాగా 2023 నాటికి 450 బిలియన్ డాలర్లకు పెరిగింది. అదే సమయంలో జిడిపిలో పారిశ్రామిక ఉత్పత్తుల వాట 15 నుంచి 13.32 శాతానికి పతనమైంది. కల్పించిన ఉద్యోగాలతో పోలిస్తే, పెరిగిన ఉత్పత్తి కొన్ని రెట్లు ఎక్కువ. ఉపాధి రహిత వృద్ధి జరిగిందని స్పష్టమవుతోంది. ఇలాంటి ఉత్పత్తి పెరుగుదల వల్ల సామాన్యుడికి ఎలాంటి ప్రయోజనం లేదు. లాభపడేది కార్పొరేట్ శక్తులే. ప్రభుత్వమే ఉత్పత్తి రంగంలో భారీగా పెట్టుబడులు పెడితే, నిఖార్సయిన ఉపాధి పెరుగుదల సమోదవుతుంది. ప్రైవేటు పెట్టుబడుల వల్ల లాభం ఎవరికి అనేది బహిరంగ రహస్యం. దేశంలోని వివిధ ప్రాంతాలను కలుపుతూ, రహదారుల నిర్మాణాన్ని మోదీ ప్రభుత్వం చేపట్టి, యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తున్నది. ఇలాంటి సూపర్ హైవేలు సామాన్యుడికి ఎంత వరకూ ఉపయోగమో ప్రభుత్వం చెప్పగలదా? ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దేశంలోని సంపన్న వర్గాలకు కొమ్ముకాసే రీతిలో తీసుకునే నిర్ణయాలు ఆర్థికంగా చితికిపోయిన వర్గాలకు ఏ విధంగానూ మేలు చేయవు. ఇప్పటికే, వేల కోట్ల రూపాయల రుణాలు ఎగ్గొట్టిన కార్పొరేట్ బడాబాబులకు, పెద్దపెద్ద కంపెనీలకు రుణమాఫీని కేంద్రం ప్రకటించింది. ఈ ఎగవేతలకు 'నిరర్థక ఆస్తులు' అనే ముసుగు తొడిగి, వాటిని ఆస్తిఅప్పుల పట్టిక నుంచి తొలగించి, ఆర్థిక నేరగాళ్లకు శక్తివంచన లేకుండా లాభం చేకూర్చింది. ఇలాంటి మాఫీలు బడ్జెట్‌లో ఇంకెన్ని కనిపిస్తాయో, అలాంటి ఖర్చులను భరించేందుకు వీలుగా ప్రజలపై ఇంకెన్ని పన్నులు వేస్తారో చూడాలి. వసూలవుతున్న పన్నుల్లో రాష్ట్రాలకు 50 శాతం ఇచ్చి తీరాలని గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మించిదే. కానీ, ఆ డిమాండ్‌తో అప్పటి యుపిఎ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన మోదీ, ఆ మరుసటి సంవత్సరమే ప్రధాని అయ్యారు. తాను చేసిన డిమాండ్‌ను తానే మరచిపోయారు. వస్తుసేవల పన్ను (జిఎస్‌టి)తో దేశ వ్యాప్తంగా ఒకే పన్ను అమలైతే, పన్నుల భారీ చాలా తగ్గుతుందని నమ్మించారు. కానీ, ప్రజలపై భారం పెరిగింతే తప్ప తగ్గలేదు. సంపన్నులను విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై పన్నును 15.1 శాతం నుండి 6 శాతానికి, కార్పొరేట్ పన్ను 34.5 శాతం నుండి 27.2 శాతానికి తగ్గించి, బిలియనీర్ల పట్ల తమకు ఉన్న భక్తిని చాటుకున్నారు. కార్పొరేట్ దిగ్గజాలకు 2014 నుండి 2023 వరకు అన్ని బ్యాంకులు కలిపి రూ. 15.23 లక్షల కోట్ల రుణాలను రద్దుచేయడం మోదీ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తున్నదో స్పష్టం చేస్తుంది. ఉద్దేశపూర్వకంగా పన్నులు ఎగ్గొట్టే వారిపై సరైన చర్యలు లేకపోవడం, ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అలాంటి కంపెనీల నుంచే అధికార బిజెపికి ఒకప్పుడు అత్యధిక విరాళాలు రావడం మధ్య ఉన్న సంబంధం ఏమిటో? ఎగవేతదారుల నుంచి వసూళ్లు చేయకుండా, కార్పొరేట్ పన్నును పెంచకుండా, ఆదాయాన్ని భారీగా పెంచాలంటే కేంద్రం అనుసరించబోయే మార్గం ఏమిటనేది అందరికీ తెలిసిందే. పన్నుల పెంపు. ఇప్పటికే ద్రవ్యోల్బణ రేటు సామాన్యుడి జేబును ఖాళీ చేస్తున్నది. ధారాఘాతంతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పుడు బడ్జెట్‌లో మళ్లీ పన్నులు ఏ మేర పెరుగుతాయోనన్న భయం ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నది. పన్ను శ్లాబ్‌పై వేతన జీవి కోటి ఆశలతో ఎదురుచూస్తున్నాడు. ఉద్యోగావకశాల కోసం నిరుద్యోగులు.... నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుదల కోసం గృహిణులు... ఉపాధికి చేయూత కోసం చిరువాపారులు... మెరుగైన విద్య కోసం విద్యార్థులు... ఇలా, ప్రతి ఒక్కరూ బడ్జెట్‌లో తమ కోసం ఏమి ఉంటుందోనని తీవ్రమైన ఉత్కంఠ అనుభవిస్తున్నారు. రైతుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారి సమస్యలు, మోదీ ప్రభుత్వం కనబరుస్తున్న నిర్లక్ష్య వైఖరి అందరికీ తెలిసిందే. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టబద్ధత హామీ ఎప్పుడో అటకెక్కింది. పంట బీమా అమలు అంతంత మాత్రమే. ఎరువులు, విత్తనాలపై సబ్సిడీలు ఎండమావులే. రైతుల కోసం ప్రత్యేక పథకాలేవైనా ఉంటాయా? వారి సమస్యలు బడ్జెట్‌లో ప్రతిఫలిస్తాయా? నివారణ మార్గాలను చూపుతారా? ఈ ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఇటీవల ఎన్నికల్లో గట్టి దెబ్బ తిన్న బిజెపి తన పాత వైఖరిని మార్చుకొని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోకపోతే, అధికారాన్ని నిలబెట్టుకోవడం కష్టమే అవుతుంది. ఇప్పటికే పదేళ్ల కాలాన్ని కేవలం వాగ్దానాలు... లెక్కలేనన్ని గణాంకాలు.. గణకాలు.. సూచీల ఆర్భాటాలతో మోదీ సర్కారు గడిపేసింది. రాబోయే ఐదేళ్లు ఎలాంటి సమస్య లేకుండా అధికారంలో కొనసాగాలంటే, ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలి. మేడిపండు చందంగా కాకుండా, నిజమైన అభివృద్ధికి కృషి చేయాలి. అన్ని వర్గాలనూ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. అదే సమయంలో, అభివృద్ధి ఫలాలు కొంత మంది వ్యక్తులు లేదా కుటుంబాలకు కాకుండా, అత్యధిక శాతం మంది



ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలి. అభివృద్ధి ప్రణాళిల్లో అన్ని రాజకీయ పార్టీల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్లడం శ్రేయస్కరం. ప్రజలకు భారంగా పరిణమించే కార్పొరేట్ రంగానికి వరాలు ఇవ్వడం మానుకోకపోతే భారీ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదు. దేశం అంటే కేవలం బిజెపి మాత్రమే అనే ఆలోచన... బిజెపి అంటే కేవలం మోదీ మాత్రమేనని వ్యక్తిపూజకు తెర పడాలి. రాజ్యాంగంలో రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కొల్లగొట్టే ప్రయత్నం చేయకూడదు. బడ్జెట్‌లో తరతమ భేదం పాటించకుండా, అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనివ్వాలి. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ కేటాయింపులు, ప్రతిపక్ష పార్టీలు అధిరంలో ఉన్న రాష్ట్రాలకు తక్కువ కేటాయింపులు అనే వికృత రాజకీయ క్రీడకు స్వస్తి పలకాలి. ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టి, అడ్డదారుల్లో గద్దెనెక్కే ప్రయత్నాలు మానుకొని, ఆయా రాష్ట్రాల డిమాండ్లను పూర్తి చేయాలి. తెలుగుదేశం పార్టీ (టిడిపి), జనతాదళ్ యునైటెడ్ (జెడియు) వంటి మిత్ర పక్షాల మద్దతుతో అధికారంలోకి వచ్చామనే విషయాన్ని మోదీ గుర్తించుకోవాలి. బిజెపి సొంతంగా సాధారణ మెజారిటీ లేదనే వాస్తవాన్ని గ్రహించి, మార్పులకు తొలి అడుగుగా బడ్జెట్‌ను ఎంచుకోవాలి. నిజమైన మార్పులు చేయాలి. ఇప్పటి వరకూ మోదీ ప్రభుత్వం సమర్పించిన బడ్జెట్‌లలో ఏ ఒక్కటీ ప్రజలను ఆకట్టుకోలేదని, సామాన్యుడికి ఊరట కల్పించలేదని అనడం అతిశయోక్తి కానేకాదు. బిలియనీర్లకే తప్ప సామాన్యుడి గురించి ప్రభుత్వం ఆలోచించిన దాఖలాలు కనిపించలేదు. ఇప్పటికైనా తీరు మార్చుకుంటే, ప్రజలకు కొంతలోకొంతైనా మేలు జరుగుతుంది. కొవిడ్ కారణంగా ఇప్పటికీ కుదటపడని లక్షలాది కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని, వారి ఆదాయం పెరిగే విధంగా బడ్జెట్‌లో అంశాలు పొందుపరచడం అత్యవసరం. ఇప్పటికే అన్ని రకాలుగా శిథిలమైన సామాన్యుడి జీవితాన్ని నిర్మలమ్మ గట్టెక్కిస్తుందో లేక మరింతగా దిగజార్చి రోడ్డున పడవేస్తుందో చూడాలి.

## రిపబ్లికన్స్‌లో ఉత్సాహం

నవంబర్ 5న జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ఆ పార్టీ జాతీయ సదస్సు సోమవారం రాత్రి లాంఛనంగా ప్రతిపాదించింది. ఉపాధ్యక్ష పదవికి తన రన్నింగ్‌మేట్‌గా ట్రంప్ ఎంపిక చేసుకున్న ఒహియో సెనెటర్ జేమ్స్ డేవిడ్ వాన్స్ (50 సం.) ను సదస్సు బలపరిచింది. భారతీయ మూలాలు కలిగిన ఉషా చిలుకూరిని వివాహం చేసుకున్నందున ఆయన మన దేశానికి అల్లుడు. పెన్సిల్వేనియా రాష్ట్రంలో ఎన్నికల సభలో రెండు రోజుల క్రితం ఆగంతుకుని తుపాకీ తూటా నుండి తృటిలో తప్పించుకున్న ట్రంప్ ఆ తూటా దూసుకెళుతూ స్వల్పంగా తాకిన కుడి చెవిభాగంపై బ్యాండేజితో రెట్టించిన ఉత్సాహంతో సదస్సులో పాల్గొన్నారు. పార్టీ చైర్మన్ మిఖాయిల్ వాట్లీ "మనం పార్టీగా ఐక్యం కావాలి, ఒక దేశంగా ఐక్యం కావాలి" అన్నారు. అయితే ఈ సామరస్యం పిలుపు డెమొక్రాట్లకు కాదన్నారు.

ట్రంప్ తుపాకీ కాల్పులనుండి తృటిలో తప్పించుకోవటం పట్ల ఎంతో సంతోషంగా ఉన్న పార్టీ ప్రతినిధులు ఇది ట్రంప్ విజయాన్ని సుగమం చేస్తుందన్న ఆశాభావంతో ఉన్నారు. ఏ వ్యక్తీ రెండు పర్యాయాలకు మించి అధ్యక్ష పదవిని చేబట్టే అవకాశాన్ని రాజ్యాంగం నిషేధిస్తున్నందున ట్రంప్‌కు ఇది ఆఖరు అవకాశం. ప్రస్తుత డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి, అధ్యక్షుడు జో బైడన్ 81వ సంవత్సరంలో ప్రవేశించినందున మతిమరుపు బాధిస్తున్నది. ట్రంప్‌తో ప్రత్యక్ష టివి డిబేట్‌లో తడబడ్డాడు, మాటలకోసం తడుముకున్నా డు. గత వారం పత్రికాగోష్టిలో కూడా ఉపాధ్యక్షుడు కమలా హారిస్ బదులు ట్రంప్ అని మాట జారాడు. దీంతో అతడి పరిపాలనా సామర్థ్యంపై ప్రజల్లో, పార్టీ నేతలు కొందరిలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందువల్ల బైడన్ స్వచ్ఛందంగా పోటీనుండి విరమించుకోవాలని కొందరు సెనెటర్లు, శ్రేయోభిలాషులు బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారు. పార్టీ ఇప్పటికే బైడన్‌ను అభ్యర్థిగా నిర్ణయించినందున, ఆయన తనకుతానుగా ఉపసంహరణ ప్రకటిస్తే తప్ప, పార్టీ ఆయన్ను వెనక్కి తీసుకునే అవకాశం లేదు. అయితే తాను పూర్తి ఆరోగ్యంతో ఉన్నానని, న్యూరోలాజికల్ పరీక్షలకు సిద్ధమంటూ బైడన్ తాను పోటీనుండి విరమించుకునే ప్రసక్తే లేదంటున్నారు. సెనెటర్ బెర్నీ శాండర్స్ న్యూయార్క్ టైమ్స్‌లో రాసిన వ్యాసంలో బైడన్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. "బైడన్ 81 ఉత్తమమైన అభ్యర్థి కాకపోవచ్చు. అయితే అతనే అభ్యర్థిగా ఉండాలి, ఉంటాడు" అని రాశారు. డెమొక్రాట్‌లు అంతర్గత గొడవలకు స్వస్తిచెప్పాలన్నారు. డెమొక్రాట్ ప్రైమరీల్లో 67శాతం మంది బైడన్‌ను బలపరిచారు. ఆగస్టు 19 నుండి 22 వరకు చికాగోలో జరిగే పార్టీ జాతీయ కన్వెన్షన్ ఆ నిర్ణయాన్ని ఆమోదించాల్సి ఉంది. 1960లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ రెండవ టరం పోటీనుండి తనకుతాను తప్పుకున్నారు. అదొక్కటే ఉదాహరణ.

డెమొక్రాటిక్ పార్టీలో నిరాశాజనకమైన ఈ పరిణామాలకు తోడు హత్యాయత్నం నుండి ట్రంప్ బయటపడటం రిపబ్లికన్‌లో ట్రంప్ గెలుపుపై ఆశలు పెంచింది. ఇదిలా వుండగా, ట్రంప్‌పై కాల్పులు జరిపిన దుండగుడిని పోలీసులు వెంటనే కాల్చివేసినందున అతని ఉద్దేశాలు తెలిసే అవకాశం లేదు. అతని వెనుక డెమొక్రటిక్ పార్టీ వారు ఉన్నట్లు రిపబ్లికన్‌లు ప్రచారం చేస్తున్నారు. అయితే అమెరికాలో సర్వవ్యాప్తమైన గన్‌కల్చర్ గూర్చి ఆలోచించేవారు లేరు. ఒకానొక చారిత్రక దశలో – రెండు శతాబ్దాల క్రితం, అమెరికా ఖండంలో ప్రవేశించిన శ్వేతజాతి దక్షిణాద్యులు అక్కడి ఆదిమజాతి రెడ్ ఇండియన్‌లను వారి భూములనుండి పారద్రోలటానికి తుపాకులు ఉపయోగించారు. బానిసల విముక్తి తదుపరి ఆ శ్వేత జాతీయుల్లో ఏర్పడిన భయాందోళనలనుండి రక్షణకు తుపాకులు అనుమతించబడినాయి. ఇవాళ అమెరికాలో జనసంఖ్యను మించి తుపాకులు ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉన్నాయి. విచ్చలవిడిగా తుపాకీ కాల్పులకు అమాయకులు హతులవుతున్న ఘటనలు వివని మాసం ఉండదు. కాలం మారినా, భద్రతా వ్యవస్థలు ఎంతో పటిష్టమైనా అమెరికన్‌లు గన్‌కల్చర్ గూర్చి పునరాలోచించకపోవటం సామ్రాజ్యవాద రాక్షస మనస్తత్వానికి ప్రతిబింబం.

## నేరమెవరిది? శిక్ష ఎవరికి?

ప్రపంచమంతా పలు సమస్యలతో అల్లకల్లోల సాగరంలా మారింది. మానవ విజ్ఞానం వినాశనానికి దారితీస్తున్న నేపథ్యంలో మనలో నిద్రాణమైన వివేకాన్ని జాగృతం చేయాలి. పర్యావరణ విధ్వంసం, వాతావరణ మార్పులు, కాలుష్యం, నిత్యావసర వస్తువుల కల్తీ, మాదక ద్రవ్యాల వినియోగం, మానవ వనరుల దుర్వినియోగం ఇత్యాది సమస్యలన్నీ మానవాళి మనుగడకు శాపంలా మారాయి. నేటి కల్తీ ప్రపంచంలో కల్తీ కారకులు కోట్లకు పడగలెత్తి, ఆకాశహర్మ్యాల్లో నివసిస్తూ, నిరంతరం ఆకాశవీథుల్లో విహరిస్తుంటే కల్తీ భూతానికి భువన పథం విడిచి శాశ్వత గగన పయనానికి అడుగిడుతున్న సామాన్య జనం ఘోష వినే నాథుడెవరు? కలిలో కాలుష్య ఘోరానికి విముక్తి కలిగించినపుడే ఇలలో ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించగలుగుతారు. ఆధునిక పరి



జ్ఞానం విలాసాలను పెంచింది. కాలుష్య కారకాలకు పరోక్షంగా సాయపడింది. నిత్యావసర వస్తువులన్నీ నిత్య నూతన పరిజ్ఞానంతో భయంకరమైన కల్తీతో భయకంపితులను చేస్తున్నాయి. రోజుకొక కొత్త రోగం...కొత్త రోగాల పుట్టుక వెనక అంతుచిక్కని రహస్యాలు చేధించడమే వైద్యశాస్త్రానికి పెను సవాల్‌గా మారింది. అనునిత్యం కలుషితాల మధ్య నరకయాతన అనుభవిస్తూ చస్తూ బ్రతుకుతున్న జనం ఆవేదన మూగవేదనగా మారుతున్నది. విజ్ఞానం పెరిగింది. లక్ష్యాల పట్ల చిత్త శుద్ధి లోపించింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మన ప్రయత్నాలు కేవలం ప్రచారానికే తప్ప ఫలితాలకు నోచుకోవడం లేదు. మారవలసింది జనం కాదు. ఆరోగ్యంగా జీవించే జన జీవన స్రవంతిలో విజ్ఞానం పేరుతో, వినూత్న జీవన శైలి పేరుతో అధునాతన అలవాట్లకు పురిగొల్పి మానవ జీవితాలను అతలాకుతలం చేసిన మేథావుల మస్కిష్కాలు. మారవలసింది ప్రజలు కాదు...కాసుల వేటలో పడి జన జీవితాలను ఛిద్రం చేస్తున్న స్వార్థపరుల వ్యాపార నైజం. అంతర్జాతీయ సంస్థలు తమ అవగాహనా సదస్సుల ద్వారా జనాన్ని మార్చలేవు. అవి ప్రపంచ దేశాల ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలి. అవగాహన తీసుకురావాలి. పర్యావరణ సమస్యలకు, ప్రకృతి విలయాలకు కారణం అభివృద్ధి పేరుతో సాగుతున్న భయంకరమైన విధ్వంసం. పరిశుభ్రమైన వాతావరణం కాలుష్యం లేని, ఆరోగ్య వంతమైన సమాజ రూప కల్పనే నిజమైన అభివృద్ధి. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించాలి. ఆధునిక ప్రపంచం నేడు అనేకమైన భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ఈ పూట గడిస్తే చాలు అనే ధోరణి ప్రబలిపోయింది. రోగాలకు బాల్యం, యవ్వనం, కౌమా రం, వృద్ధాప్యం అనే వ్యత్యాసం లేదు. గర్భస్థ దశ నుండే రోగాలు పీడించుకు తింటున్నాయి.

ఒకప్పటి తరం ఈనాటి సుఖాలు అనుభవించలేదు. కాయకష్టం చేసి బలవర్ధకమైన ఆహారం భుజించి,నిండు నూరేండ్లు ఆరోగ్యంగా జీవించే వారు. నేడు విజ్ఞానం పెరిగింది. విలాసాలు పెరిగాయి. వినూత్నమైన ఆవిష్కరణ లు, విలాసవంతమైన జీవన శైలి, క్రొంగొత్త ఆహారపుటలవాట్లు మనిషి ఆయుస్సును హరించి, కాలం తీరకుండానే కాటికి పంపుతున్నాయి. కాలుష్యమనే సాలెగూడు లాంటి ప్రపంచంలో అంటురోగాలతో నిరంతరం చస్తూ, బ్రతుకుతూ అతలాకుతల మౌతున్న మానవ జీవితం ఇలా ఎన్నాళ్ళు మనుగడ సాగించ గలదు? ప్రభుత్వాలు, ప్రజలు,అంతర్జాతీయ సంస్థలు ఎందుకు ఈ విషయంలో ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నాయి? కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుమతులిచ్చేదెవరు? రసాయనాల తయారీకి లైసెన్సులు మంజూరు చేసేదెవరు? ప్లాస్టిక్ ఉత్పత్తులకు అనుమతులిచ్చేదెవ రు? వాతావరణ కాలుష్యానికి బాధ్యులెవరు? భూతాపం పెరగడానికి బాధ్యులెవరు? పలు దేశాలు తమ వ్యాపార సౌధాలు నిర్మించుకోవడానికి ఇతర దేశాలపై తమ అభిప్రాయాలను, ప్రణాళికలను బలవంతంగా రుద్దే ప్రయత్నంలో ప్రజలను పావులుగా మారుస్తున్న కార్పొరేట్ వ్యవస్థలు కాదా? అధిక దిగుబడుల కోసం రసాయనాలను, పురుగు మందుల వాడకాన్ని ప్రోత్సహించిందెవరు? ప్రజలను కాలుష్యపు రొంపులోకి దించి, పనికిమాలిన ఉత్పత్తులకు అనుమతులిప్పించి, ప్రతీ విషయాన్ని ప్రజలదే తప్పు అన్నట్టుగా మాట్లాడడం సబబు కాదు. అన్ని దేశాలు అభివృద్ధి పేరుతో, వ్యాపారం పేరుతో పలు రకాల వస్తువులను ప్రజలపై ఆకర్షణీయమైన పద్ధతిలో చొప్పించి, తీరా వాటితో దుష్పరిణామాలు ఏర్పడేసరికి ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరడం భావ్యమా?

సుంకవల్లి సత్తిరాజు, 9704903463.

## పార్టీల రాజకీయ ఫిరాయింపులు అనైతికం!



ఉజ్జిని రత్నాకరరావు
9490952646

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసుకొని ప్రజా మన్ననలు పొందుతూ మెజార్టీ సీట్లు పొందినవారే ప్రభు త్వం ఏర్పాటు చేయటం రాజ్యాంగం కల్పించిన హక్కు. రాజకీయ పార్టీలు విలువలకు, నిబద్ధతకు కట్టుబడి ఉండేవి. స్వాతంత్ర్య పోరాటాలకాలం నుండి 1967 వరకు పార్టీలు, ప్రభుత్వాలు కొంతవరకు నిబద్ధతకు కట్టబడి ఉంటూ పాలన అందించేందుకు కృషి చేసిన దాఖలాలు చూశాం. 1967 ఎన్నికల తర్వాత రాజకీయాలు రానురాను కలుషితమై, నేరపూరితమైపోయాయని ప్రజాస్వామికవాదులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఎన్నికైన సభ్యులలో 'ఆయారాం గయారాం' సంస్కృతి ఉధృతంగా సాగింది. ప్రొద్దున ఒక పార్టీలో ఉంటే మధ్యాహ్నానికి మరొక పార్టీలో చేరి సాయంత్రానికి తిరిగి గూటికి చేరిన ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. హర్యానా, పంజాబ్, యుపి, బీహార్ తదితర రాష్ట్రాలలో 1984 వరకు రాజకీయ ఫిరాయింపులు జోరుగా జరుగుతున్న నేపథ్యంలో 1985లో రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్డు ప్రకారం 'రాజకీయ ఫిరాయింపుల నిరోధక చట్టం' తీసుకురావడం జరిగింది.

**వలసలు నివారించలేని ఫిరాయింపుల చట్టం:**

ఈ చట్టం వలన పార్టీ గుర్తులతో గెలిచి ఇష్టానుసారంగా పార్టీ మారడం కొంతమేరకు తగ్గింది. ఈ చట్టం రాజకీయ పార్టీల నుండి ఫిరాయింపులు కట్టడి చేయటానికి, ఎన్నికైన ప్రభుత్వాలను తరచుగా అస్థిరతకు గురిచేయకుండా, ఫిరాయింపులను ప్రోత్సహించకుండా, ప్రజాస్వామ్య విలువలను, పరిరక్షించడానికి ఈ చట్టాన్ని రూపొందించడం జరిగింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 101, 102, 190, 191లు కూడా పార్టీ ఫిరాయింపుల గురించి తెలుపుతాయి. ఈ చట్టం వచ్చి నాలుగు దశబ్దాలు చేరువవుతున్నప్పటికీ ఫిరాయింపులు భారత ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని కుదిపి వేస్తున్నాయి. కానీ ఎన్నికైన సభ్యులు మూడింట ఒక వంతు పార్టీ మారి ఒక గ్రూప్‌గా ఉంటే ఈ చట్టం వర్తించదని వెలుసుబాటు కల్పించారు. 2003లో కేంద్రప్రభుత్వం 91వ రాజ్యాంగ సవరణ ద్వారా మరికొన్ని సవరణలు తీసుకొచ్చి 2004 నుండి ఈ చట్టం అమలులోనికి వచ్చింది. శాసనసభాధిపతులు పార్టీ ఫిరాయించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నప్పటికీ, ఈ చట్టం అమలు పరచడం లేదని సుప్రీంకోర్టుకు వెళితే ఫిర్యాదు అందిన మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని శాసనసభాపతులకు ఆదేశించింది. అదేవిధంగా ఒక రాజకీయ పార్టీ మరొక రాజకీయ పార్టీలో విలీనమైనప్పుడు ఆ పార్టీకి చెందిన సభ్యుల్లో మూడులో రెండవ వంతు (2/3) గ్రూపుగా ఏర్పడి విలీనానికి అంగీకరించాలి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ అలయన్స్‌లో గెలిచిన 26 మంది టిఆర్‌ఎస్ సభ్యులలో కెసిఆర్‌ను ధిక్కరించి 10 మంది సభ్యులు కాంగ్రెస్‌లో చేరకుండా ఫిరాయింపుల చట్టంలో ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకొని ఒక గ్రూపుగా ఏర్పడి అసెంబ్లీలో కొనసాగారు.

**తెలంగాణలో రాజకీయ ఫిరాయింపులకు ఆద్యుడు కెసిఆర్ :**

తెలంగాణ విషయానికి వస్తే ఉద్యమ పార్టీ టిఆర్‌ఎస్ 2014 ఎన్నికల్లో 63స్థానాలు పొంది అధికారంలోకి వచ్చి.. రాజకీయ నైతిక విలువలకు, పార్టీలు ఫిరాయింపులకు ప్రోత్సహించి..ఆనాడు ప్రతిపక్ష పార్టీలుగా ఉన్న కాంగ్రెస్, టిడిపి, బిఎస్‌పి, సిపిఐ ల నుంచి ఎన్నికైన 35 మంది సభ్యులను దఫాదఫాలుగా ధనరాజకీయాలకు, పదవులకు ప్రలోభ పెట్టి ఫిరాయింపులను ప్రోత్సహించి టిఆర్‌ఎస్‌లో చేర్చుకొని నలుగురికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ లేకుండా చేయగలిగారు..దీనిపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరినప్పటికీ, అధికార పార్టీకి చెందిన స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేశారు. తిరిగి 2018 ఎన్నికల్లో 84 స్థానాల మెజార్టీతో ఉన్నప్పటికీ ఆనాటి 19 మంది కాంగ్రెస్ సభ్యులలో మూడులో రెండవవంతు12 మంది సభ్యులను టిఆర్‌ఎస్ లో చేర్చుకొని ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టారు. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష పార్టీ గుర్తింపు లేకుండా చేశారు.

రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ రెండుసార్లు ఘన విజయాలు సాధించినప్పటికీ తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తారనుకోలేదు. తెలంగాణకు ఫిరాయింపుల అంటురోగం అంటిస్తాడనుకోలేదు. 10 ఏళ్లలో 61 మంది ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను లాగేసుకొని అవినీతి, రాజకీయాలకు తెరలేపాడు. బిఆర్‌ఎస్ పార్టీ ప్రజా క్షేత్రంలో ప్రజల మన్ననలను పొందడంలో సఫలీకృతం కాలేకపోయింది. పార్టీ ఫిరాయింపులద్వారా ప్రజాస్వామ్యంలో భ్రష్టు రాజకీయాలకు తెరలేపారు. ఇవాళ వారే తన పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై అంగలారుస్తుంటే.. ప్రజలు నవ్వుకునే పరిస్థితి.

**బిఆర్‌ఎస్ బాటనే ప్రస్తుత కాంగ్రెస్ అనుసరిస్తుంది:**

2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాలు పొంది తగిన మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ.. 39 స్థానాల్లో విజయం సాధించిన బిఆర్‌ఎస్, 8 స్థానాలు పొందిన బిజెపి.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మూడు మాసాలు, ఆరు మాసాల కంటే అధికారంలో ఉండదని శాపనార్థాలు పెడుతుంటే.. కాంగ్రెస్ పార్టీ గతంలో బిఆర్‌ఎస్ అనుసరించిన రాజకీయ వ్యూహాన్నే చేపడుతు ఆ పార్టీ నుండి ఫిరాయింపులను ప్రోత్సహిస్తుంది. జూన్, జులై నెలల్లో పదిమంది టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఆరుగురు టిఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెసులో చేరడం.. అసెంబ్లీ సమావేశాల వరకు ఇంకా కొంతమంది చేరుకునే విధంగా పావులు కదుపుతున్నారు. దీంతో బిఆర్‌ఎస్ లో అలజడి.. మా పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరదంతో పాటు, సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటిస్తున్నారు.

**ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి :**

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన మెజార్టీ రాజకీయ పార్టీల ప్రతినిధులే అధికారం చేపడుతున్నారు. అందుకోసం ప్రజలలో రాజకీయ చైతన్యం కల్పించి, నైతిక విలువలను కలిగిన వారిని, నీతి, నిజాయితీపరులుగా ప్రజల కోసం ప్రజల మధ్య ఉండి ప్రజలసేవ చేసేవారిని ఆదరించి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలి. పార్టీలు ఫిరాయించే, రాజకీయ అవినీతిపరులను వెలివేయాలి. రాజకీయ ఫిరాయింపుల నిరోధక చట్టానికి మరిన్ని సవరణలు తీసుకురావాలి, కఠినతరం చేయాలి..ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలి.

## కుక్కల బారినుండి రక్షించుకుందాం

రాష్ట్రంలో పసికూనలు, చిన్నారులు, మహిళలు, రోడ్లు, విధుల్లోకి వెళ్లే వారిపై వీధి కుక్కలు దాడి చేస్తున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. విశ్వాసానికి మారుపేరైన కుక్కలు ఇలా ప్రవర్తిస్తుండటంతో వాటి గురించి వింటేనే ఒళ్లు జలదరిస్తోంది. హైదరాబాద్ జవహర్ నగర్‌లో మంగళవారం ఏడాదిన్నర పసివాడిని అవి పీక్కుతినడం ప్రతి ఒక్కరిని కలచివేసింది.

ఆలస్యంగా వెలుగులోకిచ్చిన మరో ఘటన అయినటువంటి జగిత్యాల జిల్లా మంగెలలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఏడేళ్ల బాలుడిపై కుక్క దాడి చేసింది. అయితే అక్కడ ఓ వృద్ధురాలు దాన్ని ఎదిరించి గొప్ప సాహసం చేసింది. దాంతో పిల్లాడిని వదిలి కుక్క పారిపోయింది. వాటివల్ల పిల్లలు, విద్యార్థు లు, ఉద్యోగులు రోడ్లవెంట వెళ్లాలంటే జంకుతున్నారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో ఏదోచోట పునరావృతం అవుతూనే ఉన్నాయి. ముఖ్యంగా కుక్కలకు ఆహారం దొరక్కపోవడంతో జనావాసాల మధ్య ఉంటూ దాడుల తెగబడుతున్నాయి. కనిపించిన వారినే ఆహారంగా భావించి నోట కరుస్తున్నాయి. చేతిలో ఏదైనా పట్టుకొని వెళ్తున్న వాళ్లను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఇక పట్టణాలు, నగరాల్లో అయితే స్థానికులు ఇళ్ల నుంచి తెచ్చి రోడ్లు, వీధుల్లో పడేస్తున్న ఆహార పదార్థాలు, ఇతర పొట్లా ల్లో ఉన్న వాటిని తినడం కోసం పోటీ పడుతున్నా యి. అయితే గ్రామాలు, పట్టణా లు, నగరాల్లో కుక్కల నియంత్రణకు ప్రభుత్వం తీసుకున్న చర్య లు అరకొరగా కొనసాగుతున్నాయి. వాటి కుటుంబ నియంత్రణ చర్యలు ఫలితం ఇవ్వడం లేదు.

**ఆకలి తీరిస్తే...**వాటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తే బాగుటుంది.కుటుంబ నియంత్రణ చర్యలు పకడ్బందీగా నిర్వహించాలి. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో వాటిని పట్టుకొని నిర్మానుష్య ప్రాంతాల్లో వదిలేయాలి. వాటిమానాన అవే జీవించేలా ఆహారాన్ని సామాజిక బాధ్యతగా భావించి ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. అందుకు చిన్నాచితక హోటళ్లు, పెద్దపెద్ద రెస్టారెంట్లలో రాత్రి, పగలు మిగిలిన ఆహార పదార్థాలను సర్కారు, ఎన్జీవో సంస్థలు, సామాజిక సేవకులు సేకరించి వాటి ఆకలి తీరిస్తే సరిపోతుంది. తద్వారా కుక్కలు జనావాసాల మధ్య ఉండకుండా చూసుకోవచ్చు. ప్రజలను ఆ జాతి బారీ నుంచి రక్షించవచ్చు.

తలారి గణేష్

లేఖలు

## మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలి

గ్రామీణ భారతదేశంలో వ్యవసాయం, అనుబంధ వృత్తుల నుండి వచ్చే ఆదాయం పడిపోతూనే ఉంది, యువతులు కూడా పరిశ్రమ రంగాలలో పని కోసం ప్రయత్నిస్తున్నారు. గ్రామీణ భారతదేశంలో కళాశాల విద్యకోసం వెళ్లే మహిళల సంఖ్య కూడా పెరిగింది. ఇటువంటి పరిస్థితిలో బహుళజాతి బ్రాండ్ల మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఇతర వినియోగ వస్తువులను విదేశీ మార్కెట్లకు తయారుచేయడం, అసెంబ్లింగ్ చేయడం, సరఫరా చేయడం వంటి పనులలో మహిళా కార్మికులను నియమిస్తున్నాయి.. ఈ కంపెనీలలో మహిళలకు తక్కువ వేతనం చెల్లిస్తున్నారు. ఇటువంటి అసెంబ్లింగ్ శ్రామిక శక్తిలో 80 శాతం మహిళలు ఉన్నారు. కంపెనీ రిక్రూటర్ కాంట్రాక్టర్లు దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలలోని కాలేజీలను సందర్శించి, పాస్ ఔట్ గ్రాడ్యుయేట్‌లకు సాధారణ సంపాదనతో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. చాలామంది మహిళలు చిన్న పట్టణాలకు చెందిన వారు కావడం వలన వారి కుటుంబాలకు దూరంగా ఉన్నారు. భద్రత పేరుతో హాస్టళ్లలో నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. మహిళలు తమ హాస్టళ్ల నుండి బయటకు వెళ్లడానికి, విరామ కార్యక్రమాలకోసం బయటకు వెళ్లడానికి అనుమతించబడుట లేదు. బయటినుండి ఎవరికీ ప్రవేశంలేదు. వారి దిన చర్య కేవలం ఫ్యాక్టరీలో పనిచేసి మరల హాస్టల్‌కి తిరిగిరావడం మాత్రమే. మహిళా ఉద్యోగులను ఒక గదికి ఆరుగురిని ఉంచటం జరుగుతుంది. పగటిపూట చాలా గంటలు నీరు లేకుం డా అపరిశుభ్రంగా, అధ్వాన్నంగా ఈ హాస్ట ల్స్ ఉంటాయి. ముంబై, హైదరాబాద్ మరియు ఇత ర ప్రధాన మహానగరాల ఉపగ్రహ పట్టణాలలో వందలాది కర్మాగారాలు ఉన్నాయి. పెద్ద నగరాల నుండి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫ్యాక్టరీ హబ్‌లలో ఉన్న కంపెనీలు అసెంబ్లీ లైన్‌లో మహిళలను నియమించుకుంటాయి. ఫోన్‌లు, అచ్చుపోసిన ఆహార నిల్వ కంటైనర్‌లు మరియు విదేశాలకు రవాణా చేయబడిన ఇతర గృహోపకరణాల ఉత్పత్తిలో మహిళా కార్మికులకు కనీస వేతనాల కంటే తక్కువ వేతనం ఇస్తున్నారు. కాంట్రా క్టు పద్ధతిలో ఒకేసారి పదకొండు నెలలపాటు నియమించుకొని కొన్నిరోజుల విరామం తర్వాత తాజా ఒప్పందంపై మళ్లీ నియమించబడుతున్నారు. మహిళల ఆర్థిక, సామాజిక స్వాలంబన కొరకు అందరు కృషి చేయాలి.

ఆళవందార్ వేణు మాధవ్




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

భూదాన యజ్ఞ బోర్డు పునరుద్ధరణకు కృషి
తుర్రెబాజ్ ఖాన్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి
రాష్ట్రంలో ఐదు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
లోపలి పేజీల్లో..

సంపుటి 27, సంచిక: 34 | గురువారం | 18-07-2024 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

## సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి
# రూట్ మ్యాప్

● 2025, డిసెంబర్ నాటికి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల పూర్తి ● నిర్మాణాల పురోగతి కోసం ఎ,బి,సి కేటగిరీలుగా ప్రాజెక్టు విభజన ● తక్కువ ఖర్చుతో తక్కువ టైమ్‌లో ఎక్కువ ఆయకట్టు సేద్యం లోకి తేవడం లక్ష్యం ● నెలాఖరు నాటికి నిర్మల్ జిల్లా సదర్ మాట్, ఆగస్టు 15 న రాజీవ్ గాంధీ కెనాల్ (సీతారామ ప్రాజెక్ట్)ప్రారంభం ● జలసౌధలో ప్రాజెక్ట్‌ల నిర్మాణాలపై సమీక్షలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేయడానికి 'నీటి పారుదల శాఖ రూట్ మ్యాప్' రూపొందించిందని రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. పాలమూరు –రంగారెడ్డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టల పురోగతితో పాటు నిర్మించాల్సిన ప్రాజెక్టులపై బుధవారం జలసౌధలో నీటిపారుదల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, అదనపు కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, నీటిపారుదల శాఖ సలహాదారు అదిత్యా దాస్, ఇఎన్‌సి అనిల్‌కుమార్ సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్‌తో పాటు మహబూబ్‌గర్ జిల్లాలోని కోయిల్ సాగర్, ఆర్‌బిఎల్ఐఎస్, జెఎన్ఎల్ఐఎస్, డిండి ఎల్ఐఎస్, ఎఎంఆర్ ఎస్ఎల్‌బిసి, నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి ఎల్ఐసిలతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్, పాలెం వాగు, మత్తడి వాగు,తరువాయి 4లో



# నేటి నుంచే రైతు రుణమాఫీ

రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వ చరిత్రాత్మక నిర్ణయం నేటి నుంచి అమలు కానుంది. మొత్తంగా మూడు దశల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం అంతా సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల పై చిలుకు రైతులున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రూ.2 లక్షల వరకు రైతుల రుణమాఫీకి సంబంధించి దాదాపు రూ.31 వేల కోట్లు అవ సరమని ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.15 వేల కోట్లను ప్రభుత్వం సమాకూర్చుకుంది. మిగితా రూ.16 వేల కోట్లను సైతం సమాకూర్చుకునే పనిలో నిమగ్నమైన ప్రభుత్వం గురువారం నుంచి రైతు రుణ మాఫీ ప్రక్రియ ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈనెల 24 నుంచి శాసనసభ సమావేశాలు కూడా ప్రారంభం కానుండడం, ఈ సమావేశాలు వారం నుంచి 10 రోజుల పాటు కొనసాగే అవకాశం ఉండడంతో అంతలోపు రుణ మాఫీ ప్రక్రియను పూర్తి చేసి శాసనసభ వేదికగా ప్రభుత్వం ప్రకటన చేయడం ద్వారా ప్రతిపక్షాల నోటికి తాళం వేయాలని నిర్ణయించింది.

# 3 దశల్లో రుణమాఫీ



## నేడు మొదటి విడతగా రూ.లక్ష మాఫీ

● ఈ నెలాఖరులోపు రూ.1.50 లక్షల వరకు రైతు ఖాతాల్లో జమ ● వచ్చే నెలలో రెండు లక్షల వరకు ఉన్న రైతులకు మాఫీ చేస్తాం ● నేడు రైతు ఖాతాల్లోకి రూ.7వేల కోట్ల రుణాలు : సిఎం రేవంత్‌రెడ్డి ● ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసుకోవాలి : భట్టి

ప్రజాపక్షం / హైదరాబాద్

ఆగస్టులోపే మూడు దశల్లో రుణమాఫీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు రూ.7 వేల కోట్ల రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ప్రతి రైతుకు రుణ విముక్తి చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సిఎం స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు. గడిచిన ఏడు నెలల పాలనపై సమీక్షించారు. ''గురువారం లక్ష రూపాయల వరకు రైతు రుణాలకు నిధులు విడుదల చేస్తాం. ఈ నెలాఖరులోపు రూ.1.5 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ జరుగుతుంది. ఆగస్టులో రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తాం. చిత్తశుద్ధితో ఒకే విడతలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం'' సిఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఏడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేసిందని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రుణ మాఫీ పేరుతో మాజీ సిఎం కెసిఆర్ మాదిరిగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడంలేదని ఆయన అన్నారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని చెప్పారు. అందుకే తరువాయి 4లో

# నాలుగు నెలల్లో నైనీ నుంచి బొగ్గు



ఉత్పత్తి ప్రారంభం కావాలి
నిర్వాసిత గ్రామ ప్రజలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ
సిఎస్ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు కల్పించాలి
అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ప్రజాపక్షం / హైదరాబాద్

సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి, నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకుపై ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్, ఇతర అధికారులతో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇటీవలనే ఆయన ఒడిషా రాష్ట్రంలో పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝితో చర్చించారు. అలాగే నిర్వాసిత గ్రామ ప్రజలతో, స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరాతో కలిసి సహకారాన్ని కోరారు. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తరపున తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలని, స్థానికుల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. నైనీ బొగ్గు బ్లాక్‌కు ఇప్పటికే అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో, సింగరేణికి ఆ రాష్ట్ర అటవీశాఖ ద్వారా బదలాయించిన 783. 27 హెక్టార్ల అటవీ స్థలంలో చెట్ల లెక్కింపు, వాటి తొలగింపు, తదుపరి ఆ స్థలం అప్పగింత పై ఒడిషా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందున ఆ రాష్ట్ర అటవీ శాఖతో నిరంతరం తరువాయి 4లో

## రామగుండం ఓపెన్‌కాస్ట్ గనిలో ప్రమాదం
### మట్టి పెళ్లలు పడి ఇద్దరి మృతి

**రామగుండం :** పెద్దపల్లి జిల్లా రామగుండం పరిధిలోని లద్నాపూర్ ఓపెన్‌కాస్ట్–2లో ప్రమాదం జరగడంతో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే ఇద్దరు చనిపోగా మరో ఇద్దరు స్వల్పగాయాలతో బయటపడ్డారు. పైప్‌లైన్ లీకేజీని అరికట్టేందుకు ఒక ఫిట్టర్‌తో పాటు మరో ముగ్గురు కార్మికులు మరమ్మతులు చేస్తుండగా పక్కనే ఉన్నమట్టి దిబ్బలు కూలినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. మట్టిదిబ్బలు కూలడంతో అందులో కూరుకుపోయిన ఫిట్టర్ తరువాయి 4లో

# ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎస్)



ఈత కోసం క్వారీ గుంతలోకి దిగి ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన బుధవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలంలోని బొప్పారం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జూపేడ గ్రామానికి చెందిన తిప్పారెడ్డి శ్రీపాల్ రెడ్డి (40), తన మిత్రుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నర్సాపుర్‌కు చెందిన రాజు(45), అయన కుమార్తె ఇషాంక(12)తో పాటు ఆరుగురు కలిసి బొప్పారం గ్రామంలోని శ్రీపాల్ రెడ్డి అత్తగారింటికి రెండు రోజుల క్రితం చుట్టపుచూపుగా వచ్చారు. బుధవారం తొలి ఏకాదశి కావడంతో బొప్పారం గ్రామంలోని పల్లె అందాలను తిలకిస్తూ వచ్చినవారంత గ్రామ సమీపంలో ఉన్న బిక్కేరువాగు వద్ద కాసేపు సేదతీరారు. శ్రీపాల్ రెడ్డి మామ ఉపేందర్ వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి వస్తూ చెరువు సమీపంలో ఉన్న తరువాయి 4లో

# గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్..

## 12మంది మావోయిస్టుల మృతి



**గడ్చిరోలి:** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. చత్తీస్‌గఢ్ సరిహద్దులోని వండోలి గ్రామం సమీపంలో 12 నుంచి 15మంది మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో ఉదయం 10గంటల సమయంలో డిప్యూటీ ఎస్పీ సారథ్యంలో పోలీసులు ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య మధ్యాహ్నం మొదలైన భీకర కాల్పులు సాయంత్రం వరకు కొనసాగాయని పోలీసు అధికారులు తెలిపారు. దాదాపు ఆరు గంటల పాటు కాల్పులు జరగ్గా.. ఇప్పటివరకు 12మంది మృతదేహాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అలాగే, మూడు ఎకె47 తుపాకీలతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిపాగఢ్ దళం ఇంఛార్జి డివిసిఎం లక్ష్మణ్ ఆత్రం అలియాస్ విశాల్ ఆత్రం ఉన్నట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. మిగతా మృతదేహాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మృతుల్లో ఇద్దరు తెలుగువాళ్లు ఉన్నట్లు సమాచారం. మరోవైపు, ఈ కాల్పుల్లో ఒక జవాన్‌కు బుల్లెట్ గాయాలు కాగా.. చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌కు తరలించారు.



# బైడెన్ పట్ల పెరుగుతున్న అసంతృప్తి!



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడిగా మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అనుకుంటున్న డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పట్ల సొంత పార్టీ లోనే అసంతృప్తి పెరుగుతున్నది. రాయిటర్స్ కథనం ప్రకారం. ప్రస్తుత యుఎస్ కాంగ్రెస్ (పార్లమెంటు)లోని డెమోక్రాట్ సభ్యుల్లో అత్యధిక శాతం మంది బైడెన్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆయన స్థానంలో కమలా హారిస్‌ను అభ్యర్థిగా నిలబెడితే ఫలితం మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన తొలి డిబేట్‌లో బైడెన్ దారుణంగా విఫలమైన విషయాన్ని డెమోక్రాట్లు గుర్తుచేస్తున్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బైడెన్ ఎన్నికల ప్రచార సమయాల్లో స్థిరమైన అభిప్రాయాలను, విధానాలను వెల్లడించలేకపోతున్నారని అంటున్నారు. అయితే, అన్ని వర్గాల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటున్నప్పటికీ, అభ్యర్థిని తానేనని బైడెన్ స్పష్టం చేస్తున్నారు. నవంబర్ 5న జరిగే అధ్యక్ష ఎన్నికల్లో తనదే విజయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా, అధికార, ప్రతిపక్ష పార్టీలమధ్య పోరు ఏ విధంగా ఉంటుంది, ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారు అన్నది ఆసక్తి రేపుతుంది. కానీ, ఇప్పుడు డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి ఎవరన్నది మరింత ఉత్కంఠ కలిగిస్తున్నది.





# సునాక్‌కు పోటీగా ప్రీతి

**లండన్:** ఇటీవల జరిగిన బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన కన్జర్వేటివ్ పార్టీ ప్రతిపక్షంగా పార్లమెంటులో దర్శనం ఇవ్వనుంది. ఆ పార్టీ నాయకుడు, బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్‌కు మళ్లీ పార్టీ నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారా? లేదా? అన్నది సస్పెన్స్‌గా మారింది. 44 ఏళ్ల సునాక్ మాదిరిగానే భారత మూలాలున్న ప్రీతి పటేల్ ఇప్పుడు ప్రతిపక్ష నేత హోదా కోసం పోటీకి దిగుతున్నదన్న వార్త చర్చనీయాంశమైంది.

టోరీల పరాజయాన్ని అంగీకరిస్తూ, పూర్తి బాధ్యత తనదేనని ప్రకటించిన సునాక్, పార్టీ నాయకుడిగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రతిపక్ష నాయకుడిగా అతను సమర్థమైన పాత్ర పోషిస్తాడని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. కాగా, ఆ హోదా కోసం ప్రీతి బరిలోకి దిగడంతో, భారత సంతతికి చెందిన ఇద్దరి మధ్య పోటీ నెలకొంది. విథామ్ నియోజకవర్గం నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సులభంగానే ప్రత్యర్థిని చిత్తుచేసిన 52 సంవత్సరాల ప్రీతికి మంచి వక్తగానూ, వ్యూహకర్తగానూ పార్టీలో పేరుంది. ఆమె అభ్యర్థిత్వాన్ని పార్టీలోని ఎక్కువ మంది సమర్థిస్తారని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక పార్లమెంటు సభ్యుడిని ఉటంకిస్తూ 'ది డైలీ టెలిగ్రాఫ్' ఒక వార్తా కథనంలో పేర్కొంది.




ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'తోపాటు, ప్రైవేటు రంగంలో నంబర్ వన్ అంతరిక్ష సంస్థ 'స్పేస్ ఎక్స్' ప్రధాన కార్యాలయాలు మారనున్నాయి. ప్రస్తుతం కాలిఫోర్నియాలోని హాథోర్న్‌లో ఉన్న స్పేస్‌ఎక్స్ హెడ్‌క్వార్టర్స్‌ను టెక్సాస్‌లోని స్టార్‌బేస్‌కు మారుస్తున్నట్టు ఆ సంస్థల యజమాని, ప్రపంచ కుబేరుడు అలాన్ మస్క్ ప్రకటించాడు. అదే విధంగా శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉన్న 'ఎక్స్' కార్యాలయాన్ని టెక్సాస్‌లోని ఆస్టిన్‌కు మారుస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నాడు.



ఒమాన్ వద్ద ఓ ఆయల్ ట్యాంకర్ నీటి బోల్తాపడిన సంఘటనలో 16 మంది గల్లంతయ్యారు. వారిలో 13 మంది భారతీయులు. అధికారులు విడుదల చేసిన ప్రకటనను అనుసరించి దాకమ్‌లోని విలాయత్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా వెల్లడికాలేదు.



బంగ్లాదేశ్‌లోని దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలు బుధవారం మూతపడ్డాయి. ప్రభుత్వ ఉద్యోగాలు డిమాండ్ చేస్తూ మంగళవారం జరిగిన భారీ ప్రదర్శనలో చోటు చేసుకున్న హింసలో ఆరుగురు మృతి చెందడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఉద్యోగాల కోసం ఆందోళన బాట పట్టిన వారిపై ప్రభుత్వ అనుకూల వర్గాలు దాడులు జరపడంతో, నిరసనలు హింసాత్మకంగా మారాయి. ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ విద్యార్థులు బుధవారం యూనివర్శిటీ బంద్‌ను పాటించారు.

ప్రపంచం

# ప్రజాస్వామిక ప్రపంచం కోసం రష్యా పిలుపు



**ఐక్యరాజ్యసమితి (యుఎన్):** పలు అంశాలపై ప్రపం చ సహకారంపై ఐక్యరాజ్య సమితి (యుఎన్) సమావేశాన్ని రష్యా నిర్వహించింది. యుఎన్ ఆధ్వర్యంలోని భద్రతా మండలి (యుఎన్‌ఎస్‌సి)కి అధ్యక్ష స్థానంలో ఉన్న రష్యా 'మరింత న్యాయమైన, ప్రజాస్వామ్యబద్ధమైన, స్థిరమైన ప్రపంచం కోసం బహుపాక్షిక సహకారం' అనే అంశంపై ఈ సమావేశాన్ని నిర్వహించిం ది. ఈ సమావేశానికి ముందు యుఎన్‌లో ఉక్రేన్ రాయబారి సెర్గీ కిస్లిత్యా ఒక ప్రకటనను చదివారు. తమ దేశంపై రష్యా జరుపుతున్నదాడులను ఖండించారు. యుఎన్ ఆంక్షలను రష్యా ఉల్లంఘిస్తున్నదని ఆరోపించారు. ఈ ఆరోపణలకు అమెరికా ప్రతినిధులు మద్దతుపలికారు. రష్యా కపటత్వం ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. అనంతరం రష్యా సమావేశాన్ని నిర్వహించింది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల పరస్పర సహకారం, మద్దతుతోనే న్యాయమైన, ప్రజాస్వామ్యబద్ధమైన ప్రభుత్వాలు ఏర్పడతాయని వ్యాఖ్యానించారు. ప్రాదేశిక సమగ్రత, మానవ హక్కుల పట్ల గౌరవం, అంతర్జాతీయ సహకారం వంటి కీలక అంశాలను ప్రామాణికంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. యుద్ధాలను అమెరికా పెంచి పోషిస్తూ, తన ఆయుధాలను అమ్ముకుంటున్నదని విమర్శించారు. తమ దేశ సార్వభౌమాధికారానికి, భద్రతకు ముప్పు వాటిల్లినందువల్లే ఉక్రేన్‌పై సైనిక చర్య తప్పలేదని అన్నారు. రష్యా, చైనాతోపాటు స్వతంత్రంగా ఉండాలని, సొంతంగా ఎదగాలని కోరుకుంటున్న దేశాలను ఏదో ఒక రకంగా అణచివేసేందుకు అమెరికా నిరంతరం ప్రయత్నిస్తునే ఉంటుందని లావ్రోవ్ ఆరోపించారు. ఉక్రేన్‌లో శాంతిని రష్యా కవోరుకుంటున్నదని, ఈ విషయాన్ని తమ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పలు సందర్భాల్లో వెల్లడించారని అన్నారు. అయితే, రష్యా సార్వభౌమాధికారాన్ని గానీ, భద్రతనుగానీ దెబ్బతీసేలా ఎలాంటి చర్యలు చేపట్టమని హామీ ఇవ్వడంలో ఉక్రేన్ విఫలమైందని అన్నారు. అమెరికా అండదండలతోనే ఉక్రేన్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నదని వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్తితుల్లో ప్రపంచ వ్యాప్తంగా న్యాయబద్ధమైన, ప్రజాస్వామిక వ్యవస్థ నెలకొనాలని రష్యా కోరుకుంటున్నట్టు లావ్రోవ్ తెలిపారు. అయితే, ఒక పైపు ఉక్రేన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తూ, మరోవైపు శాంతి ప్రవచనాలు వల్లించడం రష్యా మానుకోవాలని అమెరికా విమర్శలు గుప్పించింది.

# థాయ్‌లాండ్ హోటల్‌లో సైనైడ్ ప్రయోగం!



**బ్యాంకాక్:** థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లోని ఓ హోటల్‌లో చోటు చేసుకున్న ఘోర సంఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అంత్యంత విలాసవంతమైన ఆ హోట్‌లో ఆరుగురు విదేశీ పౌరులపై సైనేడ్ విష ప్రయోగం జరిగింది. వారంతా మృతి చెందినట్టు థాయ్ పోలీసులు ప్రకటించారు. సిఎన్‌ఎన్ కథనం ప్రకారం, గ్రాండ్ హయాత్ ఎరావాన్‌లో ఆరు శవాలను సిబ్బంది గుర్తించారు. చెక్ అవుట్ సమయం ముగిసి 24 గంటలు గడిచినప్పటికీ ఎలాంటి సమాచారం లేకపోవడంతో, హోటల్ సిబ్బంది పోలీసుల సాయంతో తలుపులు



తెరిచి చూసినప్పుడు ఆరు మృత దేహాలు కనిపించాయి. మృతుల్లో ముగ్గురు పురుషులుకాగా, మరో ముగ్గురు మహిళలు. వీరంతా సైనైడ్ కలిపిన టీ, కాఫీ తాగడం వల్ల మృతి చెందారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. గదిలో ఒక ఇక మీద ముట్టని ఆహారం ప్యాకెట్లు, తెల్లటి పొడి ఆనవాళ్లు ఉన్న కప్పులు కనిపించాయి. ఈ హోటల్ గదులను ఏడుగురు బుకింగ్ చేసుకోగా, ఆరుగురు మృతి చెందడంతో, ఏడో వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, మృతుల్లోనే ఇతరులకు సైనైడ్ ఇచ్చిన వ్యక్తి కూడా ఉండచ్చని వారు అనుమానిస్తున్నారు. ఏదైనా పెద్ద ప్రాజెక్టు కోసం పెట్టుబడులు లేదా వ్యాపార లావాదేవీల్లో వాటాలు వంటి ధన సంబంధమైన వివాదమే ఈ హత్యలకు కారణమై ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. మృతుల్లో నలుగురు వియత్నాం పౌరులుకాగా, మరో ఇద్దరిని అమెరికాలో స్థిరపడిన వియత్నాం మూలాలున్న వారిగా గుర్తించారని అధికారులను ఉటంకిస్తూ సిఎన్‌ఎన్ తెలిపింది. ఒక మృతదేహం నుంచి సేకరించిన రక్త నమూనాలో రసాయనం ఉన్నట్టు తేలిందని, అయితే, అది సైనైడ్ అని నిరూపించే అధికారిక నివేదిక ఇంకా అందలేదని వివరించింది. కాగా, వీరంతా హత్యకు గురయ్యారా లేక ఆత్మహత్య కోసం ఈ మార్గాన్ని ఎంచుకున్నారా? అనే కోణంలోనూ పోలీసులు విచారణ ప్రారంభించారు. 'ఒక వ్యక్తి తన గదికి ఆహారం, టీని ఆర్డర్ చేశాడు. వాటిని తీసుకొని సిబ్బంది అక్కడికి వెళ్లినప్పుడు, సదరు వ్యక్తి తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నట్టు కనిపించాడు. బహుశా అతనే మిగతా ఐదుగురిపై సైనైడ్ ప్రయోగం చేసి, ఆ తర్వాత అతను కూడా సైనైడ్‌ను వాడి చనిపోయాడన్న అనుమానం కూడా ఉంది' అని బ్యాంకాక్ డిప్యూటీ మెట్రోపాలిటన్ పోలీస్ కమిషనర్ నొప్పాసిన్ పూన్సావత్ విలేఖరులతో చెప్పారు. సిబ్బంది ఆర్డర్ తీసుకొని వెళ్లినప్పుడు గదిలో ఒక్క వ్యక్తే ఉన్నాడని, తర్వాతే మిగతా వారు అక్కడికి వచ్చి ఉంటారని ఆయన చెప్పారు. మృతుల్లో ఒకరు పెట్టుబడి ఏజెంట్‌కాగా, మిగతా ఐదుగురు పెట్టుబడిదారులని పేర్కొన్నారు. బహుశా తమ తమ పెట్టుబడుల విషయంలో ఒత్తిడి చేయడంతో, వారందరినీ విషమిచ్చి చంపి, తాను కూడా ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని నొప్పాసిన్ అన్నారు. అయితే, దర్యాప్తు పూర్తయితేగానీ, వాస్తవాలు బయటపడవని స్పష్టం చేశారు.

## ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

(3వ పేజీ తరువాయి)

క్వారీని చూసి అందులో ఈత కొట్టాలని వారికి సరదా పుట్టింది. మొదట వారు క్వారీ గుంత లోతు తక్కువగా ఉందని వెళ్లారు. శ్రీపాల్ రెడ్డి కుమారుడు చేతన్‌కు ఈత వస్తుందని తెలిసి గుంతలోకి దిగి గుంత లోతు చూడమని చెప్పడంతో దిగి లోతుగా ఉందని చెప్పారు. అనంతరం రాజు అతని పెద్ద కుమార్తె ఇషాంక నీటిలో దిగి లోతుగా ఉన్న గుంతలో జారిపడ్డారు. వారిని కాపాడే ప్రయత్నంలో శ్రీపాల్ రెడ్డి నీటిదగ్గరికి వెళ్లి అతను కూడా జారీ పడ్డాడు. అదే సమయంలో రాజు చిన్న కుమార్తె రీతిక కూడా నీటిలోకి జారింది. ఈత వచ్చిన చేతన్ రెడ్డి రీతికను బయటికి తీసుకవచ్చాడు. అప్పటికే రాజు, ఇషాంక, శ్రీపాల్ రెడ్డిలు నీటిలో మునిగిపోయారు. ఇదే విషయాన్ని రాజు చిన్న కుమార్తె ఫోన్ ద్వారా బంధువులకు సమాచారం ఇచ్చారు. అక్కడే ఉన్న వారు ఏడుస్తూ పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే వీరు మృతి చెందారు. మృతుడు శ్రీపాల్ రెడ్డి ఖమ్మంలో బిల్డర్‌గా పని చేస్తుండగా నర్సరావుపేటకు చెందిన రాజు కొంత కాలంగా హైద్రాబాద్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.

రాజు భార్య శ్రీపాల్ రెడ్డి భార్యకు క్లాస్‌మెంట్ కావడంతో ఈ రెండు కుటుంబాలు సంయుక్తంగా ఉంటున్నట్లు బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న డిఎస్‌పి రవి, రూరల్ సిఐ సురేందర్ రెడ్డి, ఎస్‌ఐ సైదులు సంఘటన స్థలానికి చేరుకోని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి మృతదేహాలను సూర్యాపేట జనరల్ ఆసుపత్రి మార్చురికి తరలించారు. క్వారీలో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని, పశువులు కూడా పడి మృతి చెందిన సందర్భాలు ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. క్వారీని తవ్వి గుంతలు ఏర్పాటు చేసి రక్షణ కల్పించకుండా వదిలేసిన యజమానిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రూట్ మ్యాప్

(3వ పేజీ తరువాయి)

ఎస్‌ఆర్‌ఎస్‌పి ఫేస్2, చనాకా కోరాట, లోయర్ పెన్‌గంగా, దేవాదుల, మోదీ కుంటవాగు, ఎస్‌వైపి జెసిఆర్‌డి ఎల్‌ఐఎస్, సీతారామ ఎల్‌ఐఎస్‌లపై సమగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు మంత్రి వివరించారు. వీటిలో సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట, లోయర్ పెన్ గంగా, చనాక కోరాట, శ్రీపాద ఎల్లంపల్లి, జెసిఆర్‌డి ఎల్‌ఎస్ తదితరాలు పూర్తి చేసేందుకు రూ.8 వేల కోట్ల పై చిలుకు వ్యయం అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు. అయితే 2025 డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్నందున నీటి పారుదల శాఖకు అదనంగా మరో రూ.11 వేల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనను సిఎం రేవంత్‌రెడ్డితో ఆర్థిక శాఖకు పంపాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రూ.28 వేల కోట్లు నీటి పారుదల శాఖకు కేటాయించగా అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్‌ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డీయే రూ.18 వేల కోట్లు అని, మరో రూ.2 వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్ వెల్లడించారు. అందుకే అదనపు బడ్జెట్‌ను సమీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాలు సేద్యంలోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఎ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు. ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఎ కేటగిరీలో, ఆ తరువాత బి, ఆ తరువాత సి లుగా విభజించినట్లు తెలిపారు. ఎ కేటగిరీలో రూ.240.66 కోట్లతో 47,882 ఎకరాల ఆయకట్టును సేద్యంలోకి తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విదంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు రూ.7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుకురానున్నట్లు ఆయన చెప్పారు. నిర్మల్ జిల్లా సదర మాట్ ప్రాజెక్టును ఈ నెల చివరి నాటికి, ఖమ్మం జిల్లాలో రాజీవ్ కెనాల్ (సీతారాం ప్రాజెక్ట్ )ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

# నెక్లెస్‌రోడ్డు వద్ద ఉత్సాహంగా సైక్లోథాన్

## ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ సిబ్బందిని ప్రోత్సహించడమే లక్ష్యం

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ తమ సిబ్బందిలో సుస్థిరత చొరవ చర్యలను ప్రోత్సహించడానికి హైదరాబాద్ ట్యాంక్‌బండ్ నెక్లెస్ రోడ్ వద్ద సైక్లో థాన్‌ను బుధవారం నాడు నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో సర్కిల్ జనరల్ మేనేజర్లు ప్రకాష్ చంద్ర బారోర్ , రవి కుమార్ వర్మతో పాటు 2023 బ్యాచ్‌కు చెందిన ప్రొబేషనరీ అధికారులు, సీనియర్ అధికారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ సర్కిల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం, పరిశ్రమలు, మౌళిక సదుపాయాలు, విద్య, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి సుస్థిరత దిశగా భారతదేశం చేస్తున్న ప్రయాణంలో ఎస్‌బిఐ, దాని ఉద్యోగులు ఎల్లప్పుడూ తోడుగా ఉండేందుకు గర్వపడుతున్నారని అన్నారు.

ఇటీవల ఎస్‌బిఐలో చేరిన యువ అధికారుల మనస్సుల్లో సుస్థిరత సంస్కృతిని పెంపొందించేందుకు, హైదరాబాద్ సర్కిల్ పెడల్ ఫర్ ది ప్లానెట్ థీమ్‌తో సైక్లోథాన్ కార్యాచరణను చేపట్టిందన్నారు.

## 'నైనీ' నుంచి బొగ్గు

(3వ పేజీ తరువాయి)

సంప్రదింపులు జరుపుతూ ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆయన సింగరేణి సంస్థను ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక అధికారిగా నైనీ జనరల్ మేనేజర్‌కు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. అలాగే ఏకైక నిర్వాసిత గ్రామ ప్రజలతో తాను, స్థానిక ఛెండిపడ ఎమ్మెల్యే అగస్తి బెహరా, స్థానిక ప్రజాప్రతినిధిల తో చర్చించిన విధంగా స్థానికులకు పునరావాస పథకం, కార్పోరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, గ్రామ యువతకు ఉపాధి అవకాశాలపై తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి అంగీకరించిన విధంగా జరపడా నుంచి ఛెండిపడ వరకు గల ప్రస్తుత రోడ్డును విస్తరించడం, బలోపేతం చేయడం వంటి పనులు చేపట్టడంపై ఆ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ సమన్వయం చేస్తూ త్వరితగతిని పూర్తి చేయడానికి చొరవ చూపాలని కోరారు. అలాగే హై టెన్షన్ విద్యుత్తు లైనును వెంటనే నిర్మించే విధంగా ఆ రాష్ట్ర విద్యుత్ శాఖ తో సంప్రదిస్తూ ముందుకు సాగాలని కోరారు. అలాగే పునరావాస, నష్టపరిహారం అంశాలపై చర్చించే ఆర్.పి.డి.ఏ.సి. మీటింగ్ ను అతి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి ప్రారంభానికి ఇంకా పూర్తి కావలసి ఉన్న మరికొన్ని పనులపై కూడా ఆయన అంశాల వారీగా చర్చించారు. 2015 లో సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్ ను కేటాయించినప్పటికీ గడచిన ప్రభుత్వ నిరాసక్తత వల్ల ఇప్పటికీ బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాలేదని, అయితే సింగరేణిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక చొరవ కారణంగా తాను స్వయంగా ఒడిశా రాష్ట్రం వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో అన్ని సమస్యల పరిష్కారానికి చర్చించడం జరిగిందన్నారు. నైనీ నుండి బొగ్గు ఉత్పత్తికి ఇప్పుడు పూర్తి సానుకూల పరిణామాలు నెలకొన్న నేపథ్యంలో నిర్ణీత కాలక్రమ ప్రణాళికను రూపొందించుకుని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే రోజువారీగా నిర్దేశించుకున్న పనుల ప్రగతి పై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. బొగ్గు బ్లాకు పై ప్రత్యేక శ్రద్ధ చూపి మిగిలిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు సింగరేణి సంస్థ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సమావేశంలో సూచించిన ప్రకా రం ప్రతి పనికి నిర్దేశిత కాలపరిమితిని విధించుకొని పూర్తి చేస్తామని, ఈ ఏడాది అక్టోబరు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఇంకా ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఇంధన శాఖ ఓఎస్‌డి సురేందర్‌రెడ్డి, జిఎం కో ఆర్డినేషన్ దేవేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పార్టీలు మారుతున్న వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు అన్నారు. కెటిఆర్‌ను బుధవారం గోషామహల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు ఎం.ఆనంద్ కుమార్ గౌడ్, ఇతర నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడుతూ అధికారం ఉన్నప్పుడు కొంతమంది స్వర్థపరులు ప్రయోజనాలు అనుభవించి, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు వెన్నుపోటు పోడుస్తున్నారని అన్నారు. నిస్వార్థపరులైన కష్టపడే నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడటం లేదన్నారు. వారికి భవిష్యత్‌లో సువర్ణ అవకాశాలు లభిస్తాయన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. గోషామహల్ నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులు, సమస్యలను కెటిఆర్‌కు ఆనంద్ కుమార్ గౌడ్ వివరించారు. తాము ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నామని తెలిపారు. గోషామహల్‌లో కొంతమంది నియోజకవర్గం ఇన్‌చార్జ్ అంటూ లెటర్‌లపై పేర్లు రాయించుకొని, అనధికారిక ఇన్‌చార్జ్‌లుగా చెలామణి అవుతున్న విషయాన్ని కెటిఆర్ దృష్టికి తీసుకపోయారు. త్వరలో ఇన్‌చార్జ్‌లను ప్రకటిస్తామని కెటిఆర్ వారికి తెలిపారు. భజనపరులకు కాకుండా ప్రజాక్షేత్రం పనిచేసే వాళ్ళను గుర్తించాలని ఆనంద్ కుమార్ గౌడ్ కోరారు. గతంలో కొన్ని తప్పిదాలు జరిగాయని, ప్రజల్లో ఉంటూ, పార్టీ బలోపేతానికి పని చేయాలని కెటిఆర్ ఆనంద్ కుమార్ గౌడ్‌కు సూచించారు.



## ఓపెన్‌కాస్ట్ గనిలో ప్రమాదం (3వ పేజీ తరువాయి)

వెంకటేశ్వర్లుతో పాటు జనరల్ మజ్దూర్ విద్యాసాగర్ ఊపిరాడక చనిపోయారు. మరో ఇద్దరు కార్మికుల్లో శ్రీనివాస్ రాజు, సమ్మయ్య స్వల్పగాయాలతో బయట పడ్డారు. మట్టిలో కూరుకుపోయిన ఇద్దరి మృతదేహాలను గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని బోరున విలపించారు.

# 3 దశల్లో రుణమాఫీ

(3వ పేజీ తరువాయి)

ఏకమొత్తంలో రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాలని, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పండని, దీనిపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని అన్నారు.

**దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత మొత్తంలో మాఫీ చేయలేదు**

దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన గ్యారంటీని అమలు చేశామని పార్లమెంటులో ఎంపిలు ప్రస్తావించాలని సిఎం చెప్పారు.

గురువారం గ్రామాల్లో, మండల కేంద్రాల్లో కూడలి నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఎంఎల్‌ఏలు నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికక్కడ ఒక పండగ వాతావరణంలో సంబురాలు జరగాలన్నారు.

**ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసుకోవాలి : భట్టి**

ఈ ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రుణమాఫీ కార్యక్రమం అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని .. రూపాయి రూపాయి



పోగుచేసి ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు బుధవారం ప్రజాభవన్‌లో కాంగ్రెస్ కీలక నాయకుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, తుమ్మల నాగేశ్వర రావు, సి. దామోదర రాజ నరసింహ, సీనియర్ నేతలు మధు యాష్కీ తదితరులతో కలిసి డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కుటుంబాలకు రుణమాఫీ చేస్తామన్నారు. రేషన్ కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామని తెలిపారు. రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూతు, ప్రతి ఓటర్ దగ్గరకు కార్యక్రమాన్ని తీసుకెళ్లాలని, తల ఎత్తుకొని ఎక్కడ తగ్గకుండా ప్రచారం చేయండని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. మిగులు బడ్జెట్ తో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని 25 వేల చొప్పున.. నాలుగు దఫాలుగా పూర్తి చేశారన్నారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన తమ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని నెలల వ్యవధిలోనే అమలు చేస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న.. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలం లోనే ఐదు హామీలు అమలు చేస్తున్నామని, అయితే అనుకున్నంతగా ఈ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రచారం జరగడం లేదని అన్నారు.

పార్లమెంటు ఎన్నికల ముందు సిఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటిస్తే అంతా ఆశ్చర్యపోయారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ ఓట్ల కోసమే.. ఎన్నికల సవాల్ అనుకున్నారని, .. కానీ అందరి అంచనాలు తలకిందులు చేస్తూ రూపాయి రూపాయి పోగుచేసి రుణమాఫీని అమలు చేయబోతున్నామన్నారు.

కాంగ్రెస్ నేతలందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడే కార్యక్రమం రుణమాఫీ అని, చెప్పిన మాట ప్రకారం చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ క్రమంలో ప్రతి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, అని వివరించి రైతులు ప్రజల హృదయాలు గెలవాలని పార్టీ నేతలకు సూచించారు.

## తక్షణమే సీలింగ్ భూములకు పట్టాలు



ప్రజాపక్షం/మిర్యాలగూడ: పట్టణంలోని తాళ్లగడ్డలో గల సీలింగ్ భూములకు ప్రభుత్వం ఇండ్ల పట్టాలను అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తాళ్లగడ్డలో ఎర్రబోతు పద్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 40 సంవత్సరాల క్రితం సీలింగ్ భూములను దొరవారు పేదల నుంచి డబ్బులు తీసుకోని ఇండ్ల స్థలాలను ఇవ్వడం జరిగింది. ఆనాటి నుంచి ఇంటి నిర్మాణాలు చేసుకోని రోజువారి పని చేసుకుంటూ పేదలు జీవనం సాగిస్తున్నారు. ఇప్పటివరకు ఇండ్ల పట్టాలను, కరెంట్ మీటర్, ఇంటి నెంబర్లు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలందరికి ఇంటి నెంబర్ అలాట్ చేసి ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు.సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలను కలుపుకోని ప్రజాపోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి ఎస్‌కె.షమీమ్, గుమ్మకొండ అంజమ్మ, జయమ్మ, పాండు, ముత్తు లింగం, పొదిల రామయ్య, రాజు, అనిత,పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/చిట్యాల : రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు, గీతా పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొడిగె సైదులు అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో బుధవారం జరిగిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చే రుణ మాఫీ పై ఆంక్షలు లేకుండా రూ. 2లక్షలు మాఫీ చేయాలన్నారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూంలను పూర్తి చేసి పంపిణీ చేయాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, రేషన్‌కార్డులు, ఆసరా పెన్షన్ల సమస్యలను పరిష్కరించాలని సైదులు డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు ఏర్పుల రాములు అధ్యక్షత వహించగా, గ్రామ శాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య, నాయకులు బొడిగె బక్కశెట్టి, జిల్లా యాదయ్య, రెడపాక శేఖర్, రత్నం లింగస్వామి, నమ్ముల స్వామి, చెరుకు వెంకటేష్ పాల్గొన్నారు.

## ఏకకాలంలో రుణమాఫీ చేయాలి



ప్రజాపక్షం/మునుగోడు : రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రాత్రి మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేస్తానని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విషయం అందరికీ తెలుసన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేస్తూ మంత్రిమండలి కూర్చొని రేషన్ కార్డుతో లింకు పెట్టడం సరైనది కాదన్నారు. పట్టేదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతులకు పెట్టుబడి సాయం వెంటనే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,సహాయ కార్యదర్శి మందుల పాండు,గ్రామ శాఖ కార్యదర్శి దయాకర్,లక్ష్మయ్య,రమేష్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## హిందు ముస్లింల ఐక్యతకు నిదర్శనం మోహరం : ఎమ్మెల్యే



ప్రజాపక్షం/చండూరు : హిందు ముస్లింలు కలిసి మెలిసి ఐక్యతగా జరుపుకునే పండుగ మోహరం పండుగ అని మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సంద ర్భంగా చండూరు మండలం చామలపల్లి గ్రామంలోని శ్రీ సీతారామాం జనేయ స్వామి జాతరలో పాల్గొని ఎంఎల్ఎ రాజగోపాల్ రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు,వేద పండితులు ఎంఎల్ఎ దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అందించారు.ఇడికూడ గ్రామంలో నిర్వహించిన మోహరం వేడుకలకు హాజరై పీర్ల ఊరేగింపు లో పాల్గొన్నారు. ముస్లీం మత పెద్దలు ఎంఎల్ఎకు దట్టి కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంఎల్ఎ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ హిందు, ముస్లీంల ఐక్యతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం, పార్టీ పట్టణ అధ్యక్షుడు అనం త చంద్రశేఖర్‌గౌడ్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పల్లె వెంకన్న గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్, కోడి గిరిబాబు, డాక్టర్ కోడి శ్రీనివాసులు, కడారి లక్ష్మ ణ్ యాదవ్, భూతరాజు ఆంజనేయులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు నుంచి పడి గీతకార్మికుడు మృతి



ప్రజాపక్షం/జమ్మికుంట : తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన మాచర్ల నాగేశ్వర్ (59) అనే గీత కార్మికుడు రోజువారీ కులవృత్తిలో భాగంగా బుధవారం కల్లుగీయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారి అదుపుతప్పి కింద పడగా తోటి గీత కార్మికులు గమనించి హుటాహుటిన జమ్మికుంటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి బార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్, గౌడ సంఘం నాయకులు ఒల్లాల చిరంజీవి, పల్లెర్ల కొమురయ్య, బొనగాని మొగిలి, బొనగాని రమేష్‌లు ప్రభుత్వాన్ని కోరారు. మృతుని బార్య మాచర్ల స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ వరగంటి రవి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**2 లక్షల రుణమాఫీ రాష్ట్ర చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది**

**కాంగ్రెస్ నిబద్ధతకు నిదర్శనమే నేడు రుణమాఫీ అమలు**

**ప్రభుత్వవిప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



ప్రజాపక్షం/యాదాద్రి ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్య క్ర మం అని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా హైదరాబాద్ ప్రజాభవన్లో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశానికి హాజరైన అనంతరం ప్రజాపక్షం ప్రతినిధితో ఆయన మాట్లాడారు. రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తున్నదని తెలి పారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బిఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యంచెందిన గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీపై అవాక్కులు చెవాకులు పేల్చడం, అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు రైతుల ఖాతాల్లో లక్ష రూపాయల వరకు రుణమాఫీ డబ్బులు జమ చేస్తారని తెలిపారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో తమ ప్రభుత్వం జమ చేస్తుందని వెల్లడించారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. తెలుపు రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని టీఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్ర జలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభు త్వం గృహ జ్యోతి పథకానికి ఇప్పటివరకు రూ.635 కోట్ల 52 లక్షలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందన్నారు. రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకం వ ల్ల ఏడు నెలల కాలంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి రూ.280 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. రైతులకు అందిస్తున్న సబ్సిడీ ఉచిత కరెంటుకు రూ.6,728 కోట్లు, రూ.500కే అందిస్తున్న వంటగ్యాసు సిలిండర్‌కు రూ.200 కోట్లు, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.675 కోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి రూ.1276 కోట్లు, రైతు బీమా ప్రీమియం చెల్లింపుకు రూ.734 కోట్లు, కిలో రూపాయి సబ్సిడీ బియ్యం పథకానికి రూ.14 58 కోట్లు, స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు వడ్డీలేని రుణాల నిమిత్తం రూ.298 కోట్లు తమ ప్రభుత్వం చెల్లించిందని వివరించారు. రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు, ఎడ్ల పనులు ట్రాక్టర్లతో ర్యాలీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. రైతులకు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

**మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**





ప్రజాపక్షం/సూర్యాపేట: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైట్‌హౌజ్‌లో సూర్యాపేట మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త బిఆర్ఎస్ నాయకులు మాలి అనంతరెడ్డి, మాలి పెద్ద అనంతరెడ్డిలు 200 మంది అనుచరులతో, పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, బిఆర్ఎస్ నాయకులు పందిరి మల్లేష్ 100 అనుచరులతో ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కండువాకప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సిఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే ఐదింటి అమలు చేయగా నేడు(గురువారం) ఆరో గ్యారంటీ రైతు రుణమాఫీని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయడంతో పాటు రైతాంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో వీర్ల రామచంద్రారెడ్డి, నవీన్, మవీన్, జె వెంకటేశ్వర్లు, జి దేవేందర్, నాగ్య, జానయ్య, శ్రీను, చంద్రయ్య, అమరందర్ రెడ్డిలతో పాటు అనుచరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రామసాని శ్రీనివాస్ నాయుడు, ఆదిమళ్ళ కృష్ణ, వెంకన్న, సురేష్, నాగరాజు, రవి, నరేందర్ నాయుడు, సాయి నేత, ఆలేటి మాణిక్యం పాల్గొన్నారు.

## స్మార్ట్‌సిటీ పనుల్లో అవినీతిపై విచారణ

**మంత్రి పొన్నంకు విజ్ఞప్తి చేసిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు**



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని జిల్లా మంత్రి పొన్నం ప్రభా కర్‌ను కాంగ్రెస్ నాయకులు మెండి చంద్రశేఖర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు కోరారు. కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కిసాన్ నగర్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో షెడ్, గద్దెలను తొలగించడం పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సిబ్బంది అదనంగా రాక్ కటింగ్ పేరుతో రూ.80 లక్షలు బిల్లు రికార్డు చేసుకుని తీసుకున్నారని తెలిపారు. గాంధీ రోడ్ కూడలిలో మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు పనుల్లో భాగంగా 45 ఫీట్ల బోర్ కేసింగ్ వేసి 150 ఫీట్లు బిల్లు రికార్డు చేసుకున్నారన్నారు. ఏ బోర్ కైనా 150 ఫీట్ల కేసింగ్ ఉండదని , ఇదెలా రికార్డు అయ్యిందని ప్రశ్నించారు. దీనికి అదనంగా 90 లక్షల బిల్లులు వేశారన్నారు. గాంధీ చౌరస్తాలో మహాత్మాగాంధీ విగ్రహం మొదటి సారి స్థాపించి తొలగించగా మరొక విగ్రహం కొనుగోలు చేసి ఏర్పాటు చేశారని, మొదట కొనుగోలు చేసిన విగ్రహం ఎక్కడ ఉందని? దీని బిల్లు ఎవరు భరించారో చెప్పాలని డిమాండ్ చేశారు. గీతాభవన్ జంక్షన్ పనుల్లో అవినీతికి పాల్పడి సుమారు రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉండగా రూ.1.50 కోట్ల బిల్లు రికార్డు చేసుకుని తీసుకున్నారని తెలిపారు. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిన మాట వాస్తవమని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల (మల్టీపర్పస్ స్కూల్) పార్కు అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌తో కుమ్మక్కైన ప్రజాప్రతినిధులు, అధికారులు ఒక్కోపనిపై రెండింతల బిల్లును రికార్డు చేసి తీసుకుంటున్నారని తెలిపారు. స్మార్ట్ సిటీ పనులు ప్రారంభమైనప్పటి నుంచి కొన్ని అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు పొంది తిరిగి సీఎం అష్యూరెన్స్ పథకం కింద అవే పనులకు బిల్లులు రికార్డు చేస్తున్నారని, ఈ అవినీతిలో అధికారులు, ప్రజాప్రతినిధుల పాత్ర ఉందని తేల్చి చెప్పారు. స్మార్ట్ సిటీ అవినీతి పనులపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేసిన లేఖ ద్వారా కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రకాష్, గంటల శ్రీనివాస్, వైద్యుల అంజన్ కుమార్, ఆకుల నరసయ్య, కాశెట్టి శ్రీనివాస్, పడిశెట్టి భూమయ్య తదితరులున్నారు.

## మాట ఇచ్చినం..రుణమాఫీ చేస్తున్నాం

**నేడు రైతుల ఖాతాల్లోకి లక్ష**

**ఆగస్టు 15లోపు రెండు లక్షల మాఫీ**

**నియోజకవర్గంలో 4 సబ్ స్టేషన్లు మంజూరు : ఎమ్మెల్యే బాలునాయక్**



ప్రజాపక్షం/దేవరకొండ : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల పంట రుణాలను మాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దితో ఉందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ అనేది చారిత్రాత్మక ఘట్టం అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు యూపిఏ హయాంలో ప్రధాని మన్మోహన్‌సింగ్, సోనియా గాంధీ,నాటి సిఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఏకకాలంలో రూ. రెండు లక్షల రుణమాఫీ చేశామని మళ్ళీ సిఎం రేవంత్‌రెడ్డి హయాంలో ఇచ్చిన మాట ప్రకారం నేడు సాయంత్రానికి రైతుల ఖాతాలలో లక్ష రూపాయలు జమచేయడం జరుగుతుందని, ఆగస్టు15లోపు రూ. రెండు లక్షల రైతు రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులో ఉన్నా వెనకడుగు వేయకుండా మాఫీ చేసి రైతాంగానికి పండగను అందించనున్నామన్నారు. రుణమాఫీ రేషన్ కార్డు తప్పనిసరి కాదని, పట్టా పాస్ బుక్ ఉన్న రైతులతో పాటు 6లక్షల 70వేల రేషన్ కార్డులు లేని రైతులకు రుణమాఫీ కాబోతుందన్నారు. నియోజకవర్గంలో నూతనంగా నాలుగు 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్‌లు మంజూరు కావడం జరిగిందని చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి, కుర్మేడు, కొండమల్లేపల్లి మండలంలోని గాజీనగర్, పిఏపల్లి మండలంలోని మేడారం గ్రామాలలో నెలకొల్పనున్నట్లు తెలిపారు. దేవరకొండ ఏరియా ఆసుపత్రి 100 పడకల నుండి 200 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు, ఆర్టిఏ కార్యాలయం ఏర్పాటుకు, డిండి పిహెచ్‌సికి అంబులెన్స్, నేరేడుగొమ్ము మండలంలో పిహెచ్‌సి, 132కేవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదికలు పంపామని త్వరలోనే అన్ని రానున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. నియోజకవర్గంలో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పార్లమెంట్ కన్వీనర్ సిరాజ్‌ఖాన్, దేవేందర్, యూనుస్, గోవింద్, నాగభూషణం, పాపానాయక్, రాంసింగ్, హరికృష్ణ, సుక్కు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు నుంచి ఖాతాదారుల ఐదు కోట్లు స్వాహా

**42 మంది ఫిర్యాదు**

**బ్యాంకు మేనేజర్ అజయ్‌పై కేసు నమోదు**

**మరికొంత మంది బాధితులు ఉన్నట్లుసమాచారం**





ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ఖాతాదారుల సమ్మతితో ఐదు కోట్ల డబ్బులు స్వాహా చేసిన యూనియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ పై బుధవారం 42 మంది ఖాతాదారులు 4వ టౌన్‌లో ఫిర్యాదు చేసిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ ప్రాంతంలోని యూనియన్ బ్యాంకు బ్రాంచ్ సీనియర్ బాయకు మేనేజర్ ఖాతాదారుల వద్ద నుంచి అప్పులు చేసి పరారైన విషయం విధితమే. 20 లక్షల రూపాయల డబ్బులు బ్యాంకు మేనేజర్ కాజేశారని 4వ టౌన్‌లో బాధితుడు పుల్లూరి రాకేష్ మంగళవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తెలుసుకున్న మరో 42 మంది బాధితులు 5 కోట్ల వరకు స్వాహా చేసినట్లు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీనియర్ బ్యాంకు మేనేజర్ అజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం నగరానికి చెందిన కావేరి ట్రేడర్స్ యజమాని పుల్లూరి రాకేష్ శివాజీనగర్ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌లో వ్యాపార నిమిత్తం లోన్‌కు దరఖాస్తు చేసుకోగా ఇందుకు సంబంధించి సదరు వ్యాపారి సీసీ లోన్‌గా దరఖాస్తు చేసుకున్నాడు. లోన్ కోసం 20 లక్షలు డబ్బులు కాజేశాడు. ఖాతాదారుడు లోన్ విషయమై గతంలో బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించగారేపు, మాపంటూ బూకాయించాడు. కొన్ని రోజుల నిమిత్తం సదరు సీనియర్ బ్యాంకు మేనేజర్‌పై వస్తున్న ఆరోపణలు బ్యాంకు నుండి మేనేజర్ సస్పెండ్‌కు గురైన విషయం తెలుసుకున్న బాధితుడు వెంటనే 4వ టౌన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మరో 42 మంది బాధితులు కూడా బుధవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం సీనియర్ బాయకు మేనేజర్ పరారీలో ఉన్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు సీనియర్ బ్యాంకు మేనేజర్ అజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి గాలిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై పాండేరావు తెలిపారు. ఇంకా బాధితులున్నట్లు తెలుస్తుందన్నారు.



## తాలిపేరుకు జలకళ

ప్రజాపక్షం/భద్రాచలం : చర్ల మండల పరిధిలోని తాలిపేరుకు జలకళ సంతరించుకుంది. దీంతో ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఎగువన ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని భారీ వర్షాలు కురుస్తుండటంతో అడవుల ద్వారా నీరు కొట్టుకొచ్చి తాలిపేరులో కలుస్తోంది. దీంతో నాలుగు గేట్లు పూర్తిగా, 21 గేట్లు రెండు అడుగుల మేరఎత్తి 68వేల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న గోదావరి నదిలోనికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోనికి మరింత నీరు వచ్చి చేరే అవకాశం ఉండటంతో కుడి,ఎడుమ కాలువల రైతులతో పాటు దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.ఇరిగేషన్‌అధికారులు ప్రాజెక్టును సందర్శించి నీటి విడుదలను పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అక్రమంగా తరలిస్తున్న సుమారు 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామం వద్ద బుధవారం 5గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మిర్యాలగూడ వైపు నుంచి ఆంధ్రా వైపు వెళ్తున్నఅశోక్ లేలాండ్ గూడ్స్ వాహనంలో తెల్ల బస్తాలు కలిగి ఉండి దానిపైన టార్పాలిన్ కప్పబడి ఉండడంతో అనుమానం వాహనాన్ని ఆపుతుండగా పారిపోయేందుకు ప్రయత్నించడంతో పట్టుకొని చూడగా సుమారు 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నాయన్నారు. విచారించగా పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారంకు చెందిన పిండిపూలు పర్వతాలు అనే యజమాని పీడీఎస్ బియ్యం లోడ్ చేసి పం పిస్తూ ఆంధ్రాలో నరసింహారావు అనే వ్యాపారి వద్ద అన్‌లోడ్ చేయడానికి పంపిస్తే వెళ్తున్నామన్నారు. అక్రమ పీడీఎస్ బియ్యం లోడ్‌ను, వాహన డ్రైవర్ కార్తీక్, వాహనంలో ఉన్న మరో వ్యక్తి గోపి, వాహన యజమాని పర్వతాలు, బియ్యం కొను గోలు చేసే నరసింహారావులపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా పీడీఎస్ బియ్యం వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత మూడు నెలల కాలంలో 11కేసులను నమోదు చేసి 330 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## ప్రాణాలను కాపాడిన వైస్ చైర్మన్

ప్రజాపక్షం/అయిజ : మున్సిపాలిటీ కేంద్రంలో ప్రధాన రోడ్డు పెద్దవాగు బ్రిడ్జిపై నిర్మిస్తున్న తరుణంలో బ్రిడ్జి పూర్తి అయ్యేవరకు భారీ వాహణాలు తిరిగేందుకు శ్రీశ్రీశ్రీ తిక్కవీరేశ్వర స్వామి దేవాలయం వెనుక రవాణా సౌకర్యార్థం తాత్కా లికంగా రోడ్డు ఏర్పాటు చేశారు.బుధవారం ఆ మార్గంలో విద్యుత్ స్తంభం నుండి తీగలు తెగి రోడ్డుపై పడ్డాయి. విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ వైస్ చైర్మెన్ మాల నర్సింహులు సంఘటన స్థలంలో ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్ల కుండా ఎక్కడికక్కడే వాహణదారులను,ప్రజలను ఆపివేసి పెద్ద ప్రమాదం నుండి కాపాడాడు. అనంతరం ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్య లేకుండా, ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండ చూశారు.

# నేడే డిఎస్‌సి పరీక్షలు

**11,062 పోస్టుల భర్తీకి**

**2.79 లక్షల దరఖాస్తులు**

**ఆన్‌లైన్ పద్ధతిలో పరీక్షలు**

**మొత్తం 14 జిల్లాల్లో 56 ఎగ్జామ్ సెంటర్‌లు**

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణలో డిఎస్‌సి పరీక్షలు షెడ్యూల్ ప్రకారం గురువారం నుంచి మొదలు కాబోతున్నాయి. ఈ క్రమంలోనే విద్యార్థులు, నిరుద్యోగుల అందోళన నేపథ్యంలో పరీక్షల నిర్వహణపై కాస్త గందరగోళం నెలకొంది. టెట్ నిర్వహణ, డిఎస్‌సి ప్రిపరేషన్‌కు మరికొంత సమయం కావాలంటూ అభ్యర్థులు పరీక్షలు వాయి దా వేయాలని గత కొద్ది రోజులుగా ఆందోళన చేపడుతున్నారు. పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని సర్కార్ ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే, తెలంగాణలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నిర్వహిస్తు న్న డిఎస్‌సి పరీక్షలు గురువారం ప్రారంభం కానున్నాయి. అయితే, పరీక్షను నిర్వాహకులు ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటి వరకు 11,062 పోస్టుల భర్తీకి 2.79 లక్షల దరఖాస్తులు అందినట్లుగా అధికారులు తెలిపారు.. ఆన్లైన్ పరీక్షలు జూలై 8 నుంచి ప్రా రంభమై ఆగస్టు 5 వరకు కొనసాగుతాయి.మంగళవారం సాయంత్రానికి 2,40,727 మంది హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. డిఎస్‌సి పరీక్షలు రోజుకు రెండు విడతల్లో నిర్వహించనున్నారు. హాల్ టిక్కెట్లలో తప్పు లు దొర్లాయంటూ పెద్ద సంఖ్యలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కార్యాలయానికి విద్యార్థులు రావడంతో వాటిని సరిచేసి ఆన్లైన్ అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 14 జిల్లాల్లో 56 ఎగ్జామ్ సెంటర్‌లను ఏర్పాటు చేశారు. రోజుకు రెండు విడతల చొప్పున టీచర్ పరీక్షలు జరుగుతాయి. హాల్టికెట్లలో తప్పులు దొర్లాయని పదుల సంఖ్యలో విద్యార్థులు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆఫీస్‌కు వస్తున్నారని, తప్పులను సరిదిద్ది అనంతరం వాటిని ఆన్లైన్లో ఉంచుతామని అధికారులు తెలిపారు.

**డిఎస్‌సి పరీక్షల షెడ్యూల్ ఇదే..**

జులై 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష, జులై 18 సెకండ్ షిఫ్టో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష, జులై 19న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష, జులై 20న ఎస్జీటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు, జులై22స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ పరీక్ష, జులై 23న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష, జులై 24న స్కూల్ అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్ పరీక్ష, జులై 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష, 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష, డీఎస్సీ పరీక్షలు వాయిదావేయాలంటూ అభ్యర్థుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమైనప్పటికీ రాష్ట్ర సర్కార్ కనీసం వెనుకంజవేయలేదు. కానీ నిరుద్యోగులకు కాస్త ఊరటనిస్తూ త్వరలోనే ఆరు వేల పోస్టులతో మరోడిఎస్‌సి ఉంటుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇదే చివరి డిఎస్‌సి కాదని, నిరసనలు మాని పరీక్షలుకు అభ్యర్థులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.మరోవైపు ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్టులకు పరీక్షలురాసే అభ్యర్థుల విషయంలో రాష్ట్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే రోజు రెండు సబ్జెక్టుల పోస్టులకు సంబంధించిన డిఎస్‌సి పరీక్షలు ఉంటే, అలాంటి వారు మార్నింగ్ ఎగ్జామ్ రాసిన చోటే రెండో పరీక్షకూ హాజరయ్యే వెసులుబాటు కల్పించింది.

## 'ఆదివాసుల ఆత్మ బంధువు' పుస్తకావిష్కరణ



ప్రజాపక్షం/హైదరాబాద్: యువ సాహిత్య రత్న, ప్రముఖ సామజిక రచయిత కడియాల సురేష్ కుమార్ రాసిన ఆదివాసుల ఆత్మ బంధువు సీతక్క పుస్తకాన్ని ప్రజాభవన్‌లో బుధవారం మంత్రి సీతక్క ఆవిష్కరించారు. మంత్రి సీతక్క తన జీవిత చరిత్రపై పుస్తకం రాసిన రచయిత సురేష్ కుమార్‌ను సీతక్క అభినందించారు. మంత్రి సీతక్క స్వశక్తితో ఎదిగిన ములుగు ప్రాంత వాసి సురేష్ మంచి రచయితగా గుర్తింపు పొందాలని సీతక్క ఆకాంక్షించారు. సీతక్క ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. రచయిత సురేష్ కుమార్ ఆమె జీవితం, ఉద్యమం, పోరాటాలు గురించి అనేక వివరాలు సేకరించి ఈ పుస్తకంలో పొందుపరచారు. ఈ పుస్తకానికి లోకసత్తా పార్టీ వ్యవస్థాపకులు డా.జయప్రకాష్ నారాయణ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, కాశీమ్, మాజీ బిసి కమిషన్ చైర్మన్, బిఎస్ రాములు ముందుమాట రాశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంగం మహిళా నాయకురాలు మాహియా రాజ్, సుష్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నేతల పాలాభిషేకం



ప్రజాపక్షం/ హైదరాబాద్: నేటి నుంచి రుణమాఫీ అమలు ప్రారంభం కానుండడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించేందకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఒకవైపు కాంగ్రెస్ పార్టీ, మరోవైపు ప్రభుత్వ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంబురాల నిర్వహించేందుకు అంతా సిద్దం చేస్తున్నారు. ప్రభుత్వం ఏకకాలంలో అమలు చేయబోతున్న రూ.2 లక్షల రైతు రుణమాఫీని గడపగడపకు తీసుకెళ్లాలని పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఇప్పటికే పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, పిసిసి అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్, గౌరీ సతీష్‌తో పాటు పలువురు నాయకులు గాంధీభవన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## నీమ్స్ ఆసుపత్రిలో చేరిన నారాయణమూర్తి



ప్రజాపక్షం/హైదరాబాద్: పీపుల్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి హాస్పిటల్‌లో చేరారు. ఇటీవల ఆయన ఆరోగ్యం స్వల్పంగా దెబ్బతినడంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చేరారు. నారాయణమూర్తికి డాక్టర్ బీరప్ప చికిత్స అందిస్తున్నారు. ఇదే విషయాన్ని ఆయన సన్నిహితులు తెలిపారు. అయితే.. ఆయనకు ఏమైంది? ఎందుకు ఆసుపత్రిలో చేరారు అనే విషయాలు మాత్రం తెలియాల్సి ఉంది. ఇక ఆర్.నారాయణమూర్తి హాస్పిటల్‌లో ఉన్న ఫొటోస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక హాస్పిటల్‌లో ఆర్ నారాయణమూర్తి ఫొటో స్ చూసిన ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఆయనకు ఎం జరిగిందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు.

### నేను ఆరోగ్యంగానే ఉన్నా: ఆర్.నారాయణ మూర్తి

నా ఆరోగ్యం గురించి అభిమానులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నాను. దేవుడి దయవల్ల బాగానే కోలుకుంటున్నాను.

# భూదాన యజ్ఞ బోర్డు పునరుద్ధరణకు కృషి

- సిఎం దృష్టికి అన్యాక్రాంత భూదాన భూములు తిరిగి బోర్డుకు అప్పగింత విషయం..
- భూదాన రామచంద్రా రెడ్డి 119వ జయంతి సభలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నా రెడ్డి




ప్రజాపక్షం /హైదరాబాద్ : భూదాన యజ్ఞ బోర్డు పునరుద్ధరణ, అన్యాక్రాంతమైన భూదాన భూములను తిరిగి భూదాన బోర్డుకు అప్పగించడం, భూదాన భూములను పంపిణీ చేసే విషయాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తగిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నా రెడ్డి చెప్పారు. భూదాన ఉద్యమం, తెలంగాణ సాయుధపోరాటం, ఉద్యమ అమరవీరుల చరిత్రను పాఠ్యాంశాలలో పొందుపర్చడం, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై లేదా ఇతర ముఖ్యమైన ప్రాంతంలో అమరవీరుల విగ్రహాలను ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఆయన తెలిపారు. భూదాన ఉద్యమానికి బీజం వేసిన భూదాన (వెదిరె) రామచంద్రా రెడ్డి 119వ జయంతి సభ బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో జరిగింది. భూదాన (వెదిరె) రామచంద్రా రెడ్డి మెమోరియల్ ట్రస్టీ డాక్టర్ వెదిరె ప్రభోద్ చంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ చిన్నా రెడ్డి మాట్లాడుతూ మహోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన భూదాన యజ్ఞ బోర్డును పునర్ నిర్మించడం వల్ల ఎంతో మంది పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా పని చేసిన తెలంగాణ సాయుధ పోరాటం, భూదాన ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ వీరుల కుటుంబాలకు చెందిన వారసులు తమ ప్రజా సేవను కొనసాగించేందుకు రాజకీయాల్లోకి రావాలని, తద్వారా ప్రజలకు మరింత సేవ చేయడంతో పాటు నీతి, నిజాయితీ, విలువలతో కూడిన రాజకీయాలను ప్రోత్సహించ వచ్చని ఆయన అన్నారు. ఆలిండియా సర్వసేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ మహదేవ్ విద్రోహి మాట్లాడుతూ అన్యాక్రాంతమవుతున్న భూదాన భూములను పరిరక్షించి భూదాన్ యజ్ఞ బోర్డుకు అప్పగించాలని, తద్వారా మిగిలిన ఉన్న భూదాన భూములను మూడేళ్లలో పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం భూదాన భూములను అర్హులైన పేదలకు, రైతులకు పంచాలని విజ్ఞప్తి చేశారు. ఆలిండియా సర్వసేవా సంఘ్ అధ్యక్షులు వెదిరె అరవింద్ రెడ్డి మాట్లాడుతూ భూదాన ఉద్యమం అప్పటి దేశ రాజకీయాల పరిస్థితిని మర్చివేసిందన్నారు. భూదాన ఉద్యమ స్ఫూర్తితో అమరుల వారసులు కూడా ముందుకు సాగాలని, ఇంకా మిగిలి ఉన్న భూదాన భూములను పేదలకు పంచేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఎ.నరసింహా రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం అనంతరం వచ్చిన అనేక భూ చట్టాలలో లోపాలు లేవని, వాటిని పటిష్టంగా అమలు చేయించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. రవీంద్రా చారి మాట్లాడుతూ భూదాన స్ఫూర్తికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుని పేదలకు భూములు పంచాలని కోరారు. సభలో తెలంగాణ భాషా, సాంస్కృతిక మండలి చైర్మన్ డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి, ఆలిండియా సర్వసేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ టి.కృష్ణా గౌడ్, అమరవీరుల వారసులు భీంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మల్లు కరుణ, ఆరుట్ల శ్రీకాంత్, చిట్యాల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## తుర్రెబాజ్ ఖాన్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలి

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి
- మొదటి స్వాతంత్ర్య సమరయోధుల స్మారక స్థూపం వద్ద సిపిఐ నేతల నివాళి



ప్రజాపక్షం / హైదరాబాద్: తొలి స్వాతంత్ర్య సమరయోధుడు తుర్రెబాజ్ ఖాన్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కోఠిలోని మొదటి స్వాతంత్ర్య సమరయోధుల స్మారక స్థూపం వద్ద చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి.నరసింహ, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, కలవేణి శంకర్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కె.బిక్షపతి, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎన్.జ్యోతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, భారత జాతీయ ఉద్యమం కన్వీనర్ మోటూరి కృష్ణ ప్రసాద్ నివాళులు అర్పించారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి, భారత జాతీయ ఉద్యమం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్, నిజాం సైన్యాలకు వ్యతిరేకంగా 1857 జూలై 17న తుర్రెబాజ్ ఖాన్ నాయకత్వంలో హైదరాబాద్ బ్రిటిష్ రెసిడెన్సిపై దాడి చేశారని, ఈ దాడిలో ఆనాటి తొలి స్వాతంత్ర్య సమరయోధుడు తుర్రెబాజ్ ఖాన్ తో సహా అనేకమంది అమరులయ్యారన్నారు. తు ర్రె బాజ్ ఖాన్ నాయకత్వాన జరిగిన ఈ దాడి మొత్తం నిజాం సైన్యంలో తిరుగుబాటుదారులకు, స్వాతంత్రం కోసం పోరాటం చేయాలనుకున్న ప్రజలకు ఒక ఉత్తేజాన్ని పోరాట స్ఫూర్తిని రగిలించిందిదన్నారు. ఇలాంటి వీరోచిత పోరాటయోధుని విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో వ్యక్తుల మధ్య గొడవలు జరిగినప్పుడు 'నీవేమైన తురుమ్ ఖాన్‌వా' అని ప్రజలు మాట్లాడుకోవడం మనం గమనిస్తుంటామని చాడ వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. ధైర్యానికి మారుపేరుగా నిలిచిన ఖాన్ ప్రజల జీవితాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయాడన్నారు. భారత జాతీయ ఉద్యమం కన్వీనర్ మోటూరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో మొట్టమొదటిసారిగా స్వాతంత్ర పోరాట ఆకాంక్షను రగిలించిన యోధుడు తుర్రెబాజ్ ఖాన్‌కు చరిత్రలో చాలా అన్యాయం జరిగిందని, దాన్ని గుర్తించి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్ర భుత్వం ఆయన త్యాగాన్ని, పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేసేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. వేలాది మంది సైనిక బలగాలు ఉన్న ఆంగ్లేయులతో గెలువబోమని తెలిసి కూడా బ్రిటిషర్లపై తిరుగుబాటు జెండా ఎగురవేసి వారికి నిద్ర పట్టకుండా చేసిన నాయకుడు ఖాన్ అని కొనియాడారు. చిన్న సమస్యలకే ఆ త్మహత్యలకు పాల్పడుతున్న నేటి సమాజంలోని యువతరం తుర్రెబాజ్ ఖాన్ పోరాట స్ఫూర్తిని ఆ దర్శంగా తీసుకుని ఎలాంటి సవాళ్లను అయినా అధిగమించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ హై దరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, కార్యవర్గ సభ్యులు బి. వెంకశం, నెర్లకంటి శ్రీకాంత్, మామిడి చెట్ల వెంకట స్వామి, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్‌ను బద్నాం చేయాలన్న కాంగ్రెస్‌కు..
## సుప్రీంతీర్పు చెంపపెట్టులాంటింది

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ని బద్నాం చేయాలన్న కాంగ్రెస్ ప్రయత్నాలకు సుప్రీం కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్ఎ కె.టి. రామారావు అన్నారు. విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాల్లో అవకతవకలపై విచారణకు ఏర్పాటు చేసిన పవర్ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని మార్చాలన్న ఉన్నత న్యాయస్థానం తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రతీకార, కక్షసాధింపులకు ఓపరిమితి ఉంటుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్‌పై దుష్ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలోనూ సరైన గుణపాఠం ఖాయమని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కెటిఆర్ అన్నారు. విద్యుత్ ఒప్పందాలన్ని సక్రమంగానే ఉన్నా ఉద్దేశపూర్వకంగా రాజకీయ కక్షసాధింపులకు సిఎం రేవంత్ రెడ్డి తెరతీశారని ధ్వజమెత్తారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలన గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజకీయ కక్ష సాధింపుపైనే ఎక్కువగా దృష్టి పెట్టారని విమర్శించారు. కెసిఆర్‌పై దుష్ప్రచారాలు చేయడంలో ఆ పార్టీ నేతలు పరిమితులు దాటారన్నారు. ఇలాంటి ప్రయత్నాలు ఎక్కువ కాలం నిలబడవని సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు స్పష్టం చేస్తోందన్నారు. విద్యుత్ కొనుగోళ్ల విషయంలో మమ్మల్ని బద్నాం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందని కెటిఆర్ అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రతీకార రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కెటిఆర్ సూచించారు. లేదంటే ప్రజా క్షేత్రంలో కూడా ఇలాంటి తీర్పే రావటం ఖాయమన్నారు.



హైదరాబాద్‌లోని ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎల్.బి.నగర్ ఎంఎల్ఎ దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని పరామర్శించి, ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు.

## మహిళా కమిషన్ చైర్మన్‌గా నేరెళ్ల శారద ప్రమాణ స్వీకారం



ప్రజాపక్షం/ హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్‌గా నేరెళ్ల శారద ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం బుద్ధ భవన్‌లోని మహిళా కమిషన్ కార్యాలయంలో ఆమె బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క, ఎంఎల్ఎ దానం నాగేందర్, జిహెచ్ఎంసి డిప్యూటీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారంతా శారదకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా భద్రతతో పాటు వారి సాధికారతకు కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగామహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు వినూత్న పథకాలను అమలు చేస్తోందన్నాని చెప్పారు.

### ఆర్‌టిసిలో కార్మిక సంఘాల అనుమతి కోసం..
## మరో ఉద్యమానికి సన్నద్ధం

ఈనెల 20న ఇయు కార్యాలయంలో సంఘాల సమావేశం

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆర్‌టిసిలో కార్మిక సంఘాలను అనుమతించాలని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కార్మిక సంఘాల కార్యకలాపాల నిర్వహణ కోసం ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక ఉద్యమాలు జరిగాయి. తాజాగా మరోసారి అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమ కార్యాచరణకు ఎంప్లాయిస్ యూనియన్ రంగం సిద్ధం చేస్తోంది. ఈనెల 20వ తేదీన హైదరాబాద్‌లోని ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో అన్ని కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని యూనియన్‌లకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సమావేశానికి ఎంప్లాయిస్ యూనియన్ ఆహ్వానించింది. తెలంగాణ ఆర్‌టిసిలో 2019లో జరిగిన సమ్మె తరువాత గత ప్రభుత్వం ట్రేడ్ యూనియన్‌లపై ఉక్కుపాదం మోపింది. ట్రేడ్ యూనియన్‌ల ఉనికిని నిర్వీర్యం చేస్తూ ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డులను గత ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాటు చేశారు. ఏర్పడిన వెల్ఫేర్ బోర్డులలో ఉన్న సభ్యులు ఆర్‌టిసి కార్మికుల సమస్యలను యాజమాన్యానికి నివేదించలేకపోతున్నారు. ఆర్‌టిసి యాజమాన్యం ట్రేడ్ యూనియన్‌లను అనుమతించకపోవడంతో కార్మికులపై విపరీతమైన పనిభారాలు, వేధింపులు ఎక్కువయ్యాయి. వీటితో పాటు దీర్ఘకాలికంగా అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈ. వెంకన్న తెలిపారు. ఆర్‌టిసిలో ట్రేడ్ యూనియన్‌లను అనుమతించాలని ఎంప్లాయిస్ యూనియన్ లేబర్ కమిషనర్ వద్ద వివాదాన్ని లేవనెత్తడం జరిగిందన్నారు. సమావేశం అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

### రాష్ట్రంలో ఐదు రోజులు
## భారీ నుంచి అతిభారీ వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసర విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడన ప్రాంతం బుధవారం బలహీనపడినట్లు తెలిపారు. రుతుపవన ద్రోణి బుధవారం జైసల్మెయిర్, కోట, గుణ, కళింగపట్నం తూర్పు ప్రాంతం గుండా మధ్య బంగాళాఖాతం వరకు పయనిస్తూ సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్న చెప్పారు. మరో అల్పపీడనం ఈనెల 19న పశ్చిమ మధ్య దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉందన్నారు. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ జిల్లాల్లో 11.5 నుంచి 20 సెంటీ మీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడటం, విద్యుత్ సరఫరా స్తంభించడం, లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు లాంటి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. గురువారం కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీగా వర్షాలు కురుస్తాయన్నారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సూర్యాపేట, వరంగల్, నల్గొండ, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తాయని వివరించారు. శుక్రవారం ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదవుతాయని తెలిపారు.

# అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రూ.26 వేల వేతనం చెల్లించాలి

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు 35,700 మంది 149 ప్రాజెక్టులలో రాష్ట్రంలో పనిచేస్తున్న వారికి చెల్లిస్తున్న నెల వేతనం రూ.13,500లు పెరుగుతున్న ధరలకు సరిసమానంగా నెలకు రూ.26వేలకు పెంచాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలుగా పనిచేస్తున్న వారిని ప్రభుత్వం 65 సంవత్సరాలు నిండాయని, వేలాది మందిని తొలగించటం జరిగిందని తెలిపారు. ప్రభుత్వాలు మారిన పాలకుల ఆలోచన విధానం మారక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలపై విపరీతంగా పనిభారం, పనిగంటలు పెంచి, వేధింపులకు గురి చేస్తున్న అధికారులు వారి సంక్షేమం కోసం చేసిన పనులు శూన్యమన్నారు. ఎఐటియుసి, అంగన్‌వాటీచర్లు, ఆయాల అసోసియేషన్ గత కొన్ని సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్లకు రూ.10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, ఆయాలకు రూ. 5 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని చేస్తున్న పోరాటాన్ని గౌరవించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ.లక్ష ఇస్తామని ప్రకటించటం ఏ చట్టం ప్రకారం ఇస్తున్నారో తెలపాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని బాల్‌రాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వృద్ధాప్య పెన్షన్ నెలకు రూ.2వేలు చెల్లిస్తూ 40 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్, ఆయాలుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వ ఉద్యోగులు అనే నెపంతో పెన్షన్ చెల్లించటం లేదన్నారు. 1965 పెన్షన్ చట్టాన్ని తుచ తప్పకుండా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఎన్నికలకు ముందు నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో అంగన్‌వాడీ టీచర్లకు రూ.18వేలు వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చింద ని, అధికారానికి వచ్చి 8 నెలలు అవుతున్న హామీ ని నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరా రు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోగా సమ్మెను నివారించి వారికి అండగా నిలబడాల్సిన గత ప్రభుత్వం 24 రోజుల సమ్మెకాలం వేతనాన్ని చెల్లిస్తామని ప్రకటించి, వేతనాలను చెల్లించలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా 24 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని, బకాయిలను చెల్లించాల ని బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో చూపిస్తూ, వారికి అందాల్సిన సంక్షేమ పథకాల ను అందకుండా అనర్హులుగా ప్రకటిస్తున్నారని వా పోయారు. ప్రభుత్వం ఇప్పటికే 65 సంవత్సరాలు పూర్తయి, రిటైరైన అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు కూడా రిటైర్మెంట్ బెనిఫిట్‌ను చెల్లించాలని డిమాండ్ చేశారు.

## షరతులు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలి :నిరంజన్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్ : అన్నదాతల మీద ఆంక్షలా, షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి ఆ యన మాట్లాడారు. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం విడుదలచేసిన మార్గదర్శకాలు రైతుల సంఖ్య కుదించేందుకే నని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఏలాంటి ఆంక్షలు లేవని సిఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని, మరీ మార్గదర్శకాలను ఎందుకు మార్చలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులకు బ్యాంకు ఖాతాలు ఉన్నట్లు తెలుస్తుందని, అయితే ప్రభుత్వం మాత్రం 11 లక్షల మంది రైతులకు మాత్రమే రుణ మాఫీ చేస్తాం అంటున్నారని మిగిలిన 49 లక్షల మంది రైతుల పరిస్థితి ఏంటి అన్నారు. ఏదో కొద్దిమందికి మాత్రమే రుణ మాఫీ చేసి ప్రభుత్వం సంబురాలను చే యాలనిచూస్తోందని ఇది రైతాంగాన్ని మోసం చేయడమే అన్నారు.రూ.2లక్షల వరకు ఉన్న రుణాలు అన్నీ ప్రభుత్వం మాఫీ చేయాలని, కాని రైతు కడితేనే ఇస్తాం అనడం కాలయాపన చేయడమేనని తెలిపారు.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు అప్పులు, వడ్డీలు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# రూ.2లక్షల మాఫీ చరిత్రాత్మకం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ ఓ చరిత్రాత్మక నిర్ణయమని, అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం ద్వారా తమ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నేటి నుంచి నెరవేర్చబోతున్నామని రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేశానికి వెన్నెముకైనా రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృడ సంకల్పంతో ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి రుణ విముక్తి కల్పించిందన్నారు. ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ ఒకసారి మాఫీ చేయడం అసాధ్యమని మాజీ సిఎం కెసిఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటిస్తే, ఈ నాటి సిఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకుని ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపారన్నారు. గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని, ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీకి ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం సహకరించపోయినా కూడా ఎన్నికల్లో రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నమని తెలిపారు. ఆగష్టు 15వ తేదీ లోగా రైతు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, కానీ అంతకంటే నెలరోజుల ముందుగానే హామీని నిలబెట్టుకుని రైతన్నల విషయంలో తమ నిబద్ధతను చాటుకున్నమన్నారు. ఈ లక్ష్యం చేరుకోవడానికి నేటి నుంచి (గురువారం) లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని సాయంత్రం వరకు రైతు ఋణ ఖాతాలో డబ్బులు జమా అవుతాయని, ఇది రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించవలసిన రోజు అని అన్నారు.16 ఏళ్ల క్రితం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశ వ్యాప్తంగారైతాంగానికి సంబంధించి రూ.72 వేల కోట్ల వ్యవసాయ రుణాలు, వడ్డీలను మాఫీ చేసిందని గుర్తు చేశారు. తెలంగాణలో వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలని, అంతిమంగా అన్నదాతలు ఆ ర్థికంగా బలపడడానికి వారికి ఎల్లవేళలా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని పొంగులేటి చెప్పారు.

# అజిత్ పవార్‌కు ఎదురుదెబ్బ

నలుగురు ఎన్‌సిపి సీనియర్ నేతలు ఎన్‌సిపికి రాజీనామా
శరద్ పవార్ వర్గంలో చేరే అవకాశం



పుణె : మరికొద్ది మాసాల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ సారథ్యంలోని నేషన లిస్టు కాంగ్రెస పార్టీ (ఎన్‌సిపి)కి గట్టి ఎదురు దెబ్బ తగిలింది.పింప్రీ చించ్వాద్ యూనిట్ చీఫ్ అజిత్ గవాహనేతోపాటు ఆ పార్టీకి చెందిన నలుగురు కీలక నేతలు యష్ సానే, రాహుల్ బోంస్లే, పంకజ్ బాలేఖర్లు బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు సునీల్ టట్కారేకు సమర్పించారు. అయితే వీరంతా వచ్చే వారం శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి కుండువా కప్పుకోనున్నారనే తెలుస్తుంది. అయితే తాము శరద్ పవార్ ఆశీస్సులు తీసుకుంటామని గవానే అన్నారు. కాగా, మరోవైపు అజిత్ పవార్ పార్టీలోని పలువురు నేతలు తమ శిబిరంతో సంప్రదింపులు జరుపుతున్నారంటూ శరద్ పవార్ ఇటీవల వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. పార్టీని బలహీనపర్చాలని చూసిన వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో తిరిగి తమ పార్టీలో చేర్చుకోబమని కూడా పవార్ స్పష్టం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు దోహదం చేసిన వారిని, పార్టీ ప్రతిష్టకు ఎలాంటి భంగం కలిగించని వారిని మాత్రం తిరిగి చేర్చుకుంటామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చెందడంతో అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. నాలుగు స్థానాల్లో పోటీ చేస్తే కేవలం ఒక స్థానంలో మాత్రం గెలుపొందింది. అదే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి 8 పార్లమెంట్ నియోజకవర్గాల్లో విజ యం సాధించింది. మహారాష్ట్రలో ఎన్‌సిపి అతిపెద్ద భాగస్వామ్య పార్టీ అయిన బిజెపికి చెందిన పలువురు నేతలు ఇటీవల రాష్ట్రంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీ పేలవ ప్రదర్శనకు ఎన్‌సిపినే కారణమని ఆర్ఎస్ఎస్ అనుబంధ వార పత్రిక విమర్శలు చేసింది.

## నేడు కొరివికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మహబూబాబాద్ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం నేడు 18న ఉదయం 10 గంటలకు కురివి మండల కేంద్రంలో జరుగుతుందని ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరవుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతానికి జిల్లాలో ఉన్న సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు రూపొందించి అదేవిధంగా రానున్న పంచాయతీ ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికలలో పార్టీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు బి.విజయసారధి తెలిపారు. ఈ సమావేశానికి అన్ని మండలాల నుంచి పట్టణ కేంద్రం నుంచి కౌన్సిల్ సభ్యులు హాజరవుతున్నట్టు వారు తెలిపారు.

## కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పెండింగ్‌లపై శాసన సభాపతికి వినతి

జహీరాబాద్ ఎమ్మెలే కొనింటీ మాణిక్‌రావు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పెండింగ్ అంశం గురించి జహీరాబాద్ ఎమ్మెలే కొనింటీ మాణిక్‌రావు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. వీరు ఈ వినతి పత్రంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన అర్హులైన వారికి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందించడంలో ఏడు నెలలుగా జాప్యం జరుగుతున్నదని పేర్కొన్నారు. దీని వల్ల ఆర్థిక సాయం అందక ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికి 900 పైగా చెక్కులు గడువు తేదీలు సైతం ముగిసాయని , ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని ఆర్డీఓకు చెక్కుల పంఫిణి చేపట్టాలని పదే పదే చెప్పిన ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని వినతి పత్రంలో విన్నవించారు. అంతే కాకుండా ఏవో కారణాలు చెప్త చెక్కుల పంఫిణిని వాయిదా వేస్తున్నారని సభాపతి జోక్యం చేసుకొని లబ్ధిదారులకు మేలు జరిగేలా చెక్కుల పంఫిణి కార్యక్రమాన్ని త్వరగా చేపట్టాలని ఆదేశాలు జారీ చేయాలని వినతి పత్రంలో విన్నవించుకున్నారు

## కూడా చైర్మన్‌కు సమస్యలపై వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ కమలాపూర్:** హన్మకొండలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన వరంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (కూడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ని టిపిసిసి కో ఆర్డినేటర్ తవుటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విష్ణుదాస్ వంశీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాంపల్లి ప్రభాకర్ ప్రజాపతి, ఇజ్జిగిరి దేవేందర్ ప్రజాపతి తదితరులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండలంలో కూడా పరిధిలో ఉన్నటువంటి ఉప్పల్, దేశరాజుపల్లి, కానిపర్తి, శంభునిపల్లి, కమలాపూర్, గూడూరు, నేరెళ్ళ, మాదన్నపేట, గూనిపర్తి, అంబాల, శ్రీరాములపల్లి గ్రామాలలో నూతనంగా గృహములు నిర్మించుకోనువారు ఇంతకు ముందు గ్రామపంచాయతీలోనే పర్మిషన్ తీసుకునేవారు, గత ప్రభుత్వం తీసుకోచ్చిన కొత్త నిబంధన ద్వారా గ్రామపంచాయతీలో కాకుండా టిఎస్ బిపాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోని కూడా లోనే పర్మిషన్ తీసుకోవాలనే నిబంధనతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, దీనిపై అవగాహన లేక నిర్మాణదారులు సతమతమవుతున్నారని విన్నపం చేశారు. చాలా మంది నిర్మాణదారులు కఠిన నిబంధనలతో కూడుకున్న కూడా ద్వారా పర్మిషన్ పొందలేక పర్మిషన్ లేకుండానే గృహములు నిర్మించుకోవడం వలన ఇటు గ్రామ పంచాయతీలు వాటి ప్రాధాన్యతను కొల్పోయి నామమాత్రంగా మిగిలిపోవడమే కాకుండా నిర్మాణ పర్మిషన్ల ద్వారా వచ్చే ఆదాయం కూడా కోల్పోవుతున్నారని, పర్మిషన్ లేకుండా గృహ నిర్మాణం చేసిన నిర్మాణదారులు టైటిల్ కూడా కోల్పోతున్నారని, దీనిపై సత్వర మార్గం చూపాలని కోరారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** జీవితంపై విరక్తి చెందిన ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపల్లి గ్రామానికి చెందిన కురాకుల లక్ష్మయ్య రేణుక దంపతుల కూతురు కావ్య (24)కు నమిలిగొండకు చెందిన వ్యక్తితో మూడు సంవత్సరాల క్రితం వివాహం కాగా వారి కాపురం సజావుగా సాగింది. కొంతకాలం తర్వాత భార్య, భర్తల మధ్య బేధాభిప్రాయాలు రావడంతో దంపతుల మధ్య గొడవకు దారితీసింది. దీంతో ఆమె తన పుట్టింటికి వచ్చేసింది. అప్పటి నుండి తన పుట్టింటి వద్దనే తల్లిదండ్రులతో కలిసి ఉంటున్న కావ్య తన భర్తపై కోర్టులో సైతం కేసు వేసినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన కావ్య బుధవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వెటనే గమనించిన తల్లిదండ్రులు ప్రైవేట్ వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో మృతిచెందినట్లు వారు తెలిపారు. దీనిపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందనట్లు తెలుస్తుంది.

## హామీలు అమలు చేసే పార్టీ కాంగ్రెస్

డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఇచ్చిన హామీలను అమలుచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ ప్రారంభించి అమలు చేస్తున్న దమ్మున్న సీఎం రేవంత్‌రెడ్డి అని డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించగా ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. మొదటి విడుతగా గురువారం రూ.1లక్ష వరకు రైతుల ఖాతాలలో జమచేస్తారని, రెండో విడుతగా ఈనెల 31 వరకు రూ.1లక్ష50వేల వరకు మాఫీ చేయడం జరుగుతుందన్నారు. మూడో విడుతగా ఆగష్టు 15 వరకు రూ.2లక్షల వరకు నేరుగా రైతుల ఖాతాలలో జమ చేస్తారన్నారు. రుణమాఫీ వలన రూ.32వేల కోట్లు రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రుణమాఫీపై హరీష్‌రావు రాజీనామాకు సిద్దంగా ఉండాలని స్పీకర్ ఫార్మాట్లో లేఖ ఇవ్వాలన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ మాట నిలుపుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి జిల్లా రైతాంగం తరుపున కొమ్మూరి ధన్యవాధాలు తెలిపారు

# తెలంగాణకు ప్రతీక బోనాలు

బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ నగరంలో బుధవారం బీరన్న స్వామి బోనాల కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కలిసి పాల్గొని బోనం ఎత్తుకొని పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నగర ప్రజలందరికీ పోచమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం ఉత్సవాలలో మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** వరంగల్ పట్టణంలోని ఎల్‌బి నగర్, చార్ బౌలి ప్రాంతాల్లో వున్న మొహరం పీర్ల ఊరేగింపులో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ బుధవారం పాల్గోని పీర్లను దర్శించుకొని పూలు, దట్టీలు సమర్పించి ప్రార్ధనలు చేశారు. నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ పుర్జాన్, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్య సుభాష్ మృతి



**ప్రజాపక్షం/దుబ్బాక:** దొరతనాన్ని ప్రశ్నించిన ధిక్కార స్వరం మూగబోయింది. దుబ్బాకకు చెందిన కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్య డాక్టర్ కారంపురి సుభాష్ మంగళవారం హైదరాబాద్‌లో ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుముశారు. దుబ్బాక పట్టణానికి చెందిన ఆయన విద్యార్థి దశలో దుబ్బాకలో దొరలపై దిక్కార స్వరం వినిపించి, దొర భవనం ముం దు తుపాకీ గొట్టంకు ఎదురుగా నిలబడి, బావి సత్వంను ప్రశ్నించారు. 1962 లో దుబ్బాక వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన అవినీతిపై గోడలపై రాసి 'ప్రశ్నించి, అప్పటి రాజకీయ నాయకుల బహిష్కరణకు గురై గ్రామం విడిచారు. హైదరాబాద్‌లో విద్యాభాస్యం పూర్తి చేసి తెలంగాణ ఉద్యమంలో కూడా కీలకంగా పని చేశారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ఆచార్యులుగా పని చేసిన ఆయన 2009లో ఉదోగ్య విరమణ పొందాడు. సుభాష్ అంతక్రియలు దుబ్బాకలో కుటుంబసభ్యులు నిర్వహించారు. సుభాష్ పార్టీవ దేహానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళుర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.సుభాష్ మృతి తీరని లోటని ఎమ్మెల్యే తెలిపారు. సుభాష్ అంతక్రియల్లో దుబ్బాక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## గుట్టలెక్కి, వాగులు దాటి వైద్యం





**ప్రజాపక్షం/వాజేడు:** తెలంగాణ, ఛత్తీస్‌గడ్ దండకారణ్యంలో పెనుగో లు గుట్లపై ఉన్న పెనుగోలు గ్రామానికి ములుగు డిఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య, వాజేడు వైద్యాధికారి కోరం మహేందర్, వైద్య సిబ్బంది చిన్న వెంకటేశ్వర్లు, లకం రమేష్‌తో కలిసి 17 కిలోమీటర్ల మేర కాలినడకన బయలుదేరి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆ మూడు గుట్టలు, మూడు వాగులు అతి కష్టం మీద దాటుకుంటు పెనుగోలు గ్రామంలో ఉన్న ఆదివాసీ గిరిజనులకు వై ద్య పరీక్షల నిమిత్తం మంగళవారం బయలుదేరి వెళ్ళారు. పెనుగోలు గ్రా మానికి వెళ్ళిన వైద్య బృందం మంగళవారం రాత్రి అక్కడ బస చేసి బుధవారం ఉదయం వర్షాన్ని సైతం లెక్క చేయకుండా గ్రామాన్ని సందర్శించి అక్కడున్న గ్రామస్తులతో అప్పయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో సంభవించే కీటక జనిత, నేటి చనిత వ్యాధులు నియంత్రించడంలో ఎలా చె య్యాలో జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. తన స్వంత ఖర్చుల తో 11 మంది ఆదివాసీ కుటుంబాలకు నిత్యావసర సరుకులు మంచి నూ నె, కందిపప్పు, కొబ్బరినూనె, చింతపండు, పసుపు, తదితర సరకులు అం దించారు. పెనుగోలు గ్రామానికి మొదటి సారిగా వెళ్ళిన అప్పయ్య అంత దూరం వెళ్ళి వైద్యం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని పెనుగోలు గ్రామస్తులు ఎంతో అప్యాయంగా చూసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆ గ్రామానికి వెళ్ళడానికి సహాయకులు గుమ్మడి దొడ్డి గ్రామస్తు లు ఆదినారాయణ, ధర్మయ్య, ముద్దయ్యలు సహకరించారని తెలిపారు.

# ఉగ్రరూపం దాల్చిన బోగత జలపాతం

ఎగిసిపడుతున్న జలధారలు

కనివిందు చేస్తున్న జలపాతం అందాలు

**ప్రజాపక్షం/వాజేడు:** గత రెండు రోజులుగా ములుగు జిల్లా వాజేడు మండలంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. మండల పరిధిలోని చీకుపల్లి బొగత జలపాతంలోకి అత్యధికంగా వరద నీరు చేరడంలో బొగత జలపాతం ఉగ్రరూపం దాల్చి ఉప్పొంగి ప్రవహిస్తుంది. జలధారలు ఎగిసిపడుతూ తుంపర్లను వెదజల్లుతు కనువిందు చేస్తున్న బోగత జలపాతం అందాలకు పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బోగత జలపాతం అందాలను చూసేందుకు ఆంధ్ర, చత్తీస్‌గడ్, తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుండి పర్యాటకులు తరలి వస్తున్నారు. బొగత అందాలను తిలకిస్తూ ఆహ్లాదాన్ని పొందుతున్నారు. దీనితో బోగత జలపాతం ప్రాంగణం పర్యాటకులతో నిండింది. బొగత జలపాతాన్ని సందర్శించే పార్యటకులకు పిల్లా పాపలతో కుటుంబ సమేతంగా జలపాతం ప్రదేశానికి చేరుకొని అందాలను వీక్షిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు నిండుగా ప్రవహిస్తున్నాయి. దీనితో గోదావరిలోకి వరద నీరు చేరి క్రమేపి పెరుగుతుంది.



**స్విమ్మింగ్ పూల్‌లోకి ప్రవేశం లేదు...**

**ఎఫ్ఆర్ఓ చంద్రమౌళి:** బొగత జలపాతంలో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోకి పర్యాటకులకు స్నానాలు చేయడానికి అనుమతి లేదని వరద ఉదృతి ఎక్కువగా ఉన్నందున పర్యాటకులు ఎవరు అందులో దిగకూడదని, అలా ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# సిద్దిపేటలో గంజాయి ముఠా ఆటకట్టు

సిద్దిపేట ఎసిపి మధు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో డబుల్‌బెడ్‌రూం కాలనీ కెసిఆర్ నగర్‌లో కొందరు యువకులు గంజాయి సేవించటంతో పాటు విక్రయిస్తున్నారమే నమ్మకమైన స మాచారం మేరకు సిద్దిపేట టూటౌన్ సిఐ, టాస్క్‌ఫోర్స్ సిఐలు తమ సిబ్బందితో వెళ్లి గంజాయి ముఠా ఆటకట్టించి, 9 మంది నిందితులను అరెస్టు చేసి 4 కిలోల గంజాయి, 26 వేల నగదు, 9 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు సిద్దిపేట ఏసిపి మధు వెల్లడించారు. బుధవారం సిద్దిపేట టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘటన వివరాలు వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు కెసిఆర్ కాలనీకి టూటౌన్ సిఐ ఉపేందర్, టాస్కోఫోర్స్ సిఐ, సిబ్బంది వెళ్లగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బానోతు గణేశ్, టిఎస్ సి 3, ఎజి 3445 నెంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారులో గంజాయి తీసుకొచ్చి , దోబిగల్లికి చెందిన అంతగిరి అరుణ్, నారాయణరావుపేట చందు, కెసిఆర్ నగర్‌కు చెందిన కానుగంటి గణేశ్, పొన్నాల కుమార్, మిట్టపల్లికి చెందిన కరుణాకర్, సిద్దరబోయిన అఖిల్‌లకు విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బానోతు గణేశ్ నుండి 1168 గ్రాముల గంజాయి, ఐఫోన్, కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతగిరి అ రుణ్ వద్ద 910 గ్రాముల గంజాయి, రెడ్‌మీ ఫోన్, పొన్నాల కుమార్ వద్ద 500 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్, బాదరపోయిన కరుణకర్ నుండి 420 గ్రాములు గంజాయి, సెల్‌ఫోన్, సిద్దరబోయిన అఖిల్ నుండి 370 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్, నారాయణరావుపేట చందు నుండి 305 గ్రాముల గంజాయి, ఓప్పో ఫోన్, కానుగంటి గణేశ్ నుండి 111 గ్రాముల గంజాయి, ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నర్సాపర్‌కు చెందిన అంబటి లక్ష్మి నర్సింహా 111 గ్రాముల గంజాయి, ఫోన్, తాటికొండ శ్రీమాన్ 110గ్రాము ల గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కల గూడురుకు చెందిన వినోద్ వద్ద నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుగో లు చేసి అధిక ధరకు విక్రయించినట్లు తెలిపారు. వినోద్ ఆంధ్రా ప్రాంతం నుండి గంజాయి తీసుకొచ్చి ఇక్కడ వారికి విక్రయించేవారని బానోతు గణేశ్ తెలిపారు. వీరి వద్ద నుండి 4 కిలోల గంజాయి, 9 ఫోన్‌లు, 23వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పెద్దపల్లికి చెందిన వినోద్‌పై కేసు నమోదు చేశామని, పరారిలో ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే పట్టుకుంటామన్నారు.

### యువత మత్తులో జీవితాలను నాశనం చేసుకోవద్దు

యువత మత్తులో పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని సిద్దిపేట ఏసిపి మధు తెలిపారు. యువత గంజాయి సేవించటంతో మత్తులో తమ జీవితాలను చిన్నభిన్నం చేసుకుంటున్నాయన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలన్నారు. తమ పిల్లలు ఏం చేస్తున్నారని వారిపై సైతం కన్నేసి ఉంచాలని ఏసిపి సూచించారు. గంజాయి విక్రయించిన, సేవించిన వారిపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి ముఠా అరెస్టు చేయటంలో కీలక పాత్ర నిర్వహించిన టూటౌన్ సిఐ ఉపేందర్, టాస్క్‌ఫోర్స్ సిఐలు జానకిరామ్, రమేశ్, ఎస్ఐలు సాయి చంద్,సాయి ప్రసన్న, రాజశేఖర్‌ను సిపిద్వార రివార్డు అందచేయనున్నట్లు ఏసిపి మధు తెలిపారు.

# రేవంత్‌రెడ్డి హయాంలోనే పూర్తిస్థాయిలో రుణమాఫీ

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు రాజీనామా చేయాలి

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**ప్రజాపక్షం/పాపన్నపేట :** రైతు రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేస్తానని సవాల్ విసిరాడు. దమ్ముంటే సవాల్ ను స్వీకరించి రాజీనామా చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సవాల్ విసిరారు. బుధవారం నాడు మండల పరిధిలోని బాచారం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు 25 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో భాగంగానే రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. 10 ఏళ్లు పాలన చేసిన బీఆర్ఎస్ దొంగలు రాష్ట్రాన్ని దోచుకుని వెళ్లడంతో పూర్తిగా అప్పుల మైమైందన్నారు. ఆ దొంగలే రైతులను ప్రక్క దువ్వ పట్టించే విధంగా రెచ్చగొడుతున్నారన్నారు. ఈ దొంగలను తరిమి తరిమి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం రేషన్ కార్డు లేని వారికి కూడా రుణమాఫీ చే స్తుందన్నారు. ఒకే కుటుంబంలో భార్యాభర్తలకు రుణాలు ఉన్న మాఫీ అవుతాయన్నారు. రైతులకు 24 గంటల కరెంటు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ కొందరు కరెంటు అధికారులు బీ ఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై కరెంటు కోతలు విధిస్తున్నారన్నారు. ఇలాంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. 18వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ కాగానే ప్రతి గ్రామాలలో రైతులు సంబరాలు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు ప్ర శాంత్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, మండల అధ్యక్షుడు గో విందం నాయక్, సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, మండల నాయకులు గౌస్, ఆ కుల శ్రీనివాస్,నరేందర్‌గౌడ్,రాజశేఖర్,నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరించిన డిఎస్‌పి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ విడియో గ్రాఫర్స్ ఆద్వర్యంలో ఈ నెల 26,27,28 న హైదరాబాద్‌లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్‌ఫో పోస్టర్లను భూపాల పల్లి డిఎస్‌పి సంపత్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ..ఫోటో ఎగ్జిబిషన్‌లో ఫోటో గ్రాఫర్లకు టెక్నాలజి అందించడంలో తోడ్పడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోపరాజు రాజు,మండల అధ్యక్షుడు మాదాసి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కార్కురి సతీష్,ఎండి పాషా,తోట శ్రీనివాస్,రడపాక రమేష్,బోయిని ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామ సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల సమస్యలు పరిష్కారం అవుతాయని తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని గోపలగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాలకుర్తి ఎంఎల్‌ఏ యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డిల సహకారంతో తొర్రూరు మండలంలో ఉన్న అన్ని గ్రామాల సమస్యలను ప్రజల ద్వారా, పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకొని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం జరుగుతుందని, తొర్రూరు మండలానికి అధిక నిధులు మంజూరి చేయించి అభివృద్ధి చేసేందుకు ఎంఎల్‌ఏ యశస్వినీ రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రైతు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల రైతులు సిఎం రేవంత్ రెడ్డికి, మన ఎంఎల్‌ఏ యశస్వినీరెడ్డికి రుణపడి ఉన్నారన్నారు. రాబోయే కాలంలో రైతులకు మరన్ని పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యకర్తలు పథకాలను ఇంటింటికి చేరవేయాలన్నారు. నాయకులు చింతకుంట్ల లక్ష్మ ణ్, ఎనమల శ్రీనివాసులు, అంజయ్య, మహేందర్, శ్రీనివాసరావు, యాకయ్య, అశోక్, యాకసోములు, కార్తీక్, దర్గయ్య, బిక్షపతి, నర్సయ్య పాల్గొన్నారు.

# రైతురాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**ప్రజాపక్షం/చిట్యాల :** రైతురాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ఎస్‌ఎం కొత్తపల్లి, గోపాలపురం శివారులో గల దొమ్మడిపల్లి చెరువు గత సంవత్సరం జూలై మాసంలో భారీ వర్షాల కారణంగా మూడు ముక్కలుగా గండిపడగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు ప్రత్యేక చొరవతో రూ.2 కోట్ల 10 లక్షళ నిధులను మంజూరు చేయించి మరమ్మత్తు పనులను పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద చెరువులలో దొమ్మడిపల్లి చెరువు ఒకటిని, పంట పొలాలకు నీరు అందించే విదంగా అధికారులు కృషి చేయాలని సూచించారు.నియోజకవర్గంలో 124 చెరువులు గత సంవత్సరంలో కురిసిన వర్షాలకు గండ్లు పడి తెగిపోగా రైతులకు రెండు పంటలకు నీళ్ల లేక ఇబ్బంది పడ్డారని, దీనిపై రైతుల ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లగా సానుకూలంగా స్పందించి నిధులను మంజూరు చేశారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో దాదాపు 90 శాతం చెరువులు ఇలా పూర్తి కావచ్చాయని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఎంతో నష్టపోయారని, ఇక రెండు పంటలకు ఇబ్బంది ఉండదని చెప్పారు. అలాగే ఎస్‌ఎం కొత్తపల్లి నుండి దొమ్మడి కట్ట వరకు రోడ్డు కావాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గోపాలపురం నుండి చెరువు కట్ట మీదుగా భూపాలపల్లి మేయిన్ రోడ్డు కర్కపల్లి వరకు రోడ్డు వేయించే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రైతుల పంటల వరకు వెళ్లే కాలువల మరమ్మత్తులకు కూడా నిధులను మంజూరు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ ప్రసాద్, ఈఈ వెంకన్న, ఏఈ, కాంట్రాక్టర్, కాంగ్రెస్ చిట్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవిందర్, ఎస్‌ఎం కొత్తపల్లి మాజీ సర్పంచ్‌లు సంపత్ రావు, రఘు,శ్యామ్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి బాబఉరావు, సత్యనారాయణరావు, పొనుగల్లు గ్రామ అధ్యక్షులు బాబురావు, గోపాలపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గన్నారం సదానందం, గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## మత్స్య కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** రాష్ట్రంలో మత్స్య కార్మికులకు ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి కుటుంబానికి రుణాలు ఇప్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. మత్స్య కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సమితి సమావేశం బుధవారం ఈగల లింగం అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా గోదా శ్రీరాములు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం మత్స్య కార్మికుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి రుణాలు ఇప్పిస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. గ్రామాల పరిధిలో ఉన్న చెరువులు, కుంటల్లో పూడికలు తీయించాలని, మత్స్య సహకార సంఘాలకు నాణ్యతగల చేప పిల్లలను ఉచితంగా సంఘాల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేపల వేటకు వెళ్లే కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని రూ.20 లక్షలకు పెంచాలని కోరారు. గుర్తింపు కార్డులు కొరకు, కొత్తగా సహకార సంఘాల ఏర్పాటుకు అర్జీలు పెట్టుకున్న వారికి సహకరించాలన్నారు. సంఘంలో సభ్యత్వం ఉండి చనిపోయిన వారికి రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు చెక్క వెంకటేష్, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్యమైన వెంకటేష్, బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల అశోక్, మత్స్య కార్మిక సంఘం నాయకులు ఇండ్ల అంజయ్య, ఈగల లింగం, పుల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికహక్కుల రక్షణకు ఉద్యమాలు

పల్లా నర్సింహారెడ్డి



**ప్రజాపక్షం/దేవరకొండ :** కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాత్లావత్‌తండా సిపిఐ సమావేశానికి హాజరైన నర్సింహారెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలను అదుపు చేసి పేద, మధ్య తరగతి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాలను కోరారు. సమావేశానికి జిల్లా సహాయకార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, పల్లా రంగారెడ్డి, వాంకుడావత్ బాలు, ఆంజనేయులు, పాత్లావత్ గోపి, కృష్ణయ్య, ధర్మ, సోమ్లా, కోట్య, రాజు పాల్గొన్నారు.

### ఇచ్చిన ప్రతీ హామీ అమలుచేయాలి

**చందంపేట :** ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో సిపిఐ సమావేశం బడేటి శ్రీశైలం అధ్యక్షతన జరిగింది. సమావేశానికి నర్సింహారెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామాలలో పార్టీని బలోపేతం చేస్తూ పేద ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు ఇవ్వాలన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. కొన్ని సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న పేద రైతులకు భూములు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టాలు ఇవ్వాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి కింద 500కే గ్యాస్ ఇవ్వాలన్నారు. సంవత్సరానికి రెండు దఫాలలో రైతు బంధును గత ప్రభుత్వంలో ఇచ్చేవారని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పిన విధంగా ఇవ్వాలని తక్షణమే రైతుబంధు అందించాలన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, సహాయ కార్యదర్శి దర్శి మోగిల్ల వెంగళయ్య, వలమల్ల ఆంజనేయులు, శేఖర్‌రెడ్డి, శంకర్, కిష్టయ్య, గోవింద్, మహేష్, అంకులయ్య, అంజయ్య, అనిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై దేశవ్యాప్త ఆందోళన

### కేంద్రం ప్రత్యేక కిసాన్ బడ్జెట్ ప్రవేశపెట్టాలి

### 'డబ్ల్యుటిఒ క్విట్ ఇండియా' ఉద్యమానికి మద్దతు : క్షీరసాగర్, రావుల వెంకయ్య

**న్యూఢిల్లీ :** కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం రైతు, ప్రజావ్యతిరేక విధానాలతో కార్పొరేట్ ప్రయోజనాలకు కొమ్ముకాస్తోందని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజన్ క్షీరసాగర్, రావుల వెంకయ్య దుయ్యబట్టారు. ఈనెల 15, 16 తేదీల్లో న్యూఢిల్లీలోని అజయ్ భవన్‌లో జరిగిన ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశం జరిగింది. రైతుల వివిధ డిమాండ్లు, సమస్యలపై దేశవ్యాప్తంగాఆందోళనను ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. ఇతర రైతు సంస్థలతో చేతులు కలపడం ద్వారా సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) ఆగస్ట్ 9న పిలుపునిచ్చిన 'డబ్ల్యూటీఓ క్విట్ ఇండియా' దేశవ్యాప్త ఆందోళనను ముందుకు తీసుకెళ్లేందుకు ఎఐకెఎస్ కృషి చేస్తుందన్నారు. వ్యవసాయానికి ప్రత్యేకంగా కిసాన్ బడ్జెట్ ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా జులై 24, 25 తేదీలలో ఎఐకెఎస్ ప్రదర్శనలు నిర్వహిస్తుందన్నారు. రైతుల ఆందోళనతో ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించలేకపోయినప్పటికీ మోదీ నేతత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం తన పద్ధతి మార్చుకోలేదన్నారు. రైతులు, ప్రజావ్యతిరేక విధానాలు, మతపరమైన ఎజెండాతో పాటు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను కొనసాగిస్తోందని, స్వామినాథన్ కమిషన్ ఫార్ములా సి2+50% ఆధారంగా కనీస మద్దతు ధరకు హామీ ఇచ్చే చట్టం ఏర్పాటుపై రైతులకు భరోసా ఇవ్వడంలో విఫలమైన ఈ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. అత్యధిక శ్రామిక శక్తి వ్యవసాయంపై ఆధారపడి ఉన్నప్పటికీ రైతుల సమస్యలను పరిష్కరించడంలో మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, రైతులు, వ్యవసాయానికి అవసరమైన చట్టపర నిబంధనలతో పాటు ప్రత్యేక కిసాన్ బడ్జెట్ ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. విపత్తు బాధిత రైతులు, ప్రజలను మోదీ ప్రభుత్వం విస్మరించిందని, 250కిపైగా జిల్లాల్లో తీవ్రకరువు, పంటలు దెబ్బతిన్నప్పటికీ మోదీ ప్రభుత్వం గుర్తించలేకపోయిందన్నారు. బీమా చేసిన మొత్తంలో కేవలం 3.66% పంట బీమా పరిహారం చెల్లించిన బీమా కంపెనీల దయా దాక్షిణ్యాలకు ప్రభుత్వం రైతులను వదిలిపెట్టిందన్నారు. బీమా కంపెనీలు ఫసల్ బీమా యోజన పేరుతో రూ.14వేల 500కోట్లు కొల్లగొట్టాయన్నారు. జీఎస్టీ ద్వారా ప్రభుత్వం ఎరువులు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై భారీగా పన్నులు విధించిందని, డబ్ల్యూటీఓ విధానాన్ని అనుసరించి ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీలను ఉపసంహరించుకోవడంతో పాటు కార్పొరేట్‌లకు ఆర్థిక సహాయం చేయడానికి సబ్సిడీలను చెల్లించిందని దుయ్యబట్టారు. సమావేశానికి 18 రాష్ట్రాల జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో వివిధ రాష్ట్రాల నుంచి ఎఐకెఎస్ ప్రముఖ నేతలు తారాసింగ్ సిద్ధు, రాజేంద్ర యాదవ్, పశ్య పద్మ, సింగ్ బలదేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షుడిగా క్షీరసాగర్, ప్రధానకార్యదర్శిగా రావుల వెంకయ్య



ఎఐకెఎస్ అధ్యక్షుడిగా రాజన్ క్షీరసాగర్, ప్రధాన కార్యదర్శిగా రావుల వెంకయ్యతో పాటు మొత్తం 15 మంది ఆఫీస్ బేరర్లను జాతీయ కౌన్సిల్ ఎన్నుకుంది. ఉపాధ్యక్షులుగా తారాసింగ్ సిద్ధు, పి.సందోష్ కుమార్ (ఎంపి రాజ్యసభ) మసిలామణి, ఆశిస్ కనుంగో, ఇబోబి సింగ్, బల్దేవ్ సింగ్ నిహాల్‌గర్, కార్యదర్శులుగా సత్యన్ ముకేరి, కెడి సింగ్, పశ్య పద్మ, శ్రీకుమార్ ముఖర్జీ, రాజేంద్ర యాదవ్, అశోక్ ప్రసాద్ సింగ్, కోశాధికారిగా చితర్‌సింగ్ ఎన్నికయ్యారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలు




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణ సిపిఐ సమావేశం సోమ్లానాయక్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పల్లా దేవేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వామపక్ష సోషలిస్టు భావజాలం పెరిగి కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి వస్తున్నాయన్నారు. దోపిడి లేని మనిషి, మనిషిగా బతికే సమసమాజ స్థాపనకు పోరాడే కమ్యునిస్టు పార్టీ అజేయమైనదన్నారు. రాష్ట్రప్రభుత్వం రైతు రుణ మాఫీ 2018 డిసెంబర్ 12 కటాఫ్ తేదీని ఉపసంహరించుకొని ఇప్పటి వరకు ఉన్నటువంటి వ్యవసాయ రుణాలు, బంగారం తాకట్టు పెట్టిన రుణాలు కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన చట్టాలను అమలు చేసి కృష్ణాజలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎస్ఎల్‌బిసి, బ్రహ్మణవెల్లేంల, ఉదయసముద్రం లిఫ్ట్‌లను ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరాచారి, కల్లు చరణ్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి సోమ్లానాయక్, సుంకయ్య, వెంకటయ్య, పర్శ్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

# పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు కృషి





### ప్రజల మౌలిక అవసరాలు తీర్చేవరకు విశ్రమించేది లేదు : కూనంనేని

### సిపిఐలో 100 కుటుంబాలు చేరిక

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలందించడం ద్వారా నియోజకవర్గంలో పార్టీతో పాటు ప్రజా సంఘాలని విస్తరింపజేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పాతకొత్తగూడెంలో బుధవారం జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా సమక్షంలో 100 కుటుంబాలకు చెందిన వారు పార్టీలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాలు కప్పిన నేతలు సిపిఐలోకి ఆహ్వానించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతిపల్లెకు, బస్తీకి కావాల్సిన రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యం వంటి కనీస మౌలిక వసతులు కల్పించే వరకు విశ్రమించేది లేదన్నారు. గడిచిన ఏడు మాసాల కాలంలో నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వీటిలో కొన్ని నిర్మాణ దశలో ఉండగా, మరికొన్ని పూర్తయ్యాయన్నారు. మునుపన్నడూ లేని విధంగా నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. చల్ల వెంకటేశ్వర్లు, మంగ, వెంకటమ్మ, హుస్సేన్, బార్ల సంజీవరావు, పుల్లయ్య నేతృత్వంలో వందమంది సిపిఐలో చేరడం అభినందనీయమన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు ప్రజా సంఘాల బాధ్యతలు తీసుకుని ప్రజాసేవ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, యూసఫ్,విజయ్, చారి, దుర్గ, ధర్మరాజు, నర్సింహా, వాసిరెడ్డి మురళీ, లగడపాటి రమేష్ చంద్ర, రత్నకుమారి, కిలారు ప్రసాద్, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

# రుణమాఫీని అందరికీ వర్తింపజేయాలి

### సిపిఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు




**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీని అర్హులైన రైతులకందరికీ వర్తింపజేయాలని, నిబంధనల పేరిట కోత విధించరాదని సిపిఐఎం కేంద్ర కమిటీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హన్మకొండ రాంనగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రుణమాఫీ అమలుకు పూనుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని, కానీ ప్రభుత్వం ప్రకటించిన విధి విధానాలలో లోపాలు ఉన్నాయన్నారు. కౌలు రైతులను, రైతు మిత్ర బృందాలను విస్మరించారని, వారికి కూడా రుణమాఫీ అమలు చేయాలన్నారు. అలాగే రీ షెడ్యూల్ చేసిన రుణాలకు కూడా వర్తింప చేయాలని, కుంటి సాకులతో కొంత మందిని మినహాయించాలని చూడరాదని కోరారు. పాసు పుస్తకాలు లేకపోయినా పహానీలో పేరున్న రైతులకు కూడా రుణమాఫీని వర్తింపజేయాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, ఏటూరు నాగారం తదితర ప్రాంతాలలో ఇలాంటి రైతులు ఎక్కువగా ఉన్నారన్నారు, జనగణన, కులగణన చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, బిసిలకు ఎంత శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే దానిలో వివాదం ఉంది కాబట్టి కులగణన చేయాలన్నారు. కోర్టు తీర్పు పేరుతో వరంగల్ మున్సిపల్ అధికారులు చెరువులను ఆక్రమించారని, పేదల గుడిసెలను తొలగిస్తామని చెబుతున్నారని, ఇది అన్యాయం అన్నారు. హనుమకొండ బంధం చెరువులో ఎక్స్ సర్వీస్‌మెన్, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రభుత్వ ఆఫీసులకు, కొంతమంది విలేకరులకు చెరువు శిఖంలోనే స్థలాలు ఇచ్చారని, కానీ పేదల ఇండ్లను కూల్చేస్తామని చెప్పడం ఎంతవరకు న్యాయం అని అధికారులను ప్రశ్నించారు. పేదలకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, కె. లింగయ్య, దొగ్గెల తిరుపతి, జి.రాములు పాల్గొన్నారు.




## పిహెచ్ఐఎన్ డెఫ్ స్కూల్ మౌలిక వసతులను మెరుగుపర్చిన స్కిల్ సాఫ్ట్ ఇండియా



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డిజిటల్ లెర్నింగ్‌కు వీలు కల్పించడంతో వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు సాధికారతకు స్కిల్సాఫ్ట్ ఇండియా నడుం బిగించింది. ఇందులో భాగంగా తన సొంత నిధులతో హైదరాబాద్ మలక్ పేట్‌లోని పీపుల్ విత్ హియరింగ్ ఇంపెయిర్డ్ నెట్‌వర్క్ (పిహెచ్ఐఎన్ )డెఫ్ స్కూల్ లో మౌలిక సదుపాయాల కల్పనను పూర్తి చేసింది. మెరుగుపర్చిన కేంద్రాన్ని స్కిల్సాఫ్ట్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ రామకృష్ణన్ బుధవారం ప్రారంభించారు. తద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలోని 120మంది విద్యార్థులు, 10మంది సిబ్బందికి ప్రయోజనం చేకూరినట్లైంది. ఆన్‌సైట్ కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఏర్పాటు చేయడంతో పాఠశాలకు వార్షిక అద్దె ఖర్చు రూ. 4లక్షలు ఆదా కానుంది. 140 మంది విద్యార్థులకు 140 కొత్త స్కూల్ యూనిఫారాలను కూడా స్కిల్సాఫ్ట్ ఇండియా అందజేసింది.













Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com

## మానేరులో పెరుగుతున్న వరద నీరు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లాను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను కలిపే ముత్తారం మండలం ఓడేడు మానేరు వాగు గత వారం రోజుల నుండి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు ఎక్కువగా మానేరులో చేరడంతో మానేరు ఉధృతంగా ప్రవహిస్తుంది. మానేరు వాగులో ఎక్కువగా నీరు ప్రవహిస్తుండడంతో ఇరు జిల్లాల ప్రజలు మానేరు దాటకుండా ఉంది. అధికారులు అప్రమత్తమై మానేరు పరివాహ గ్రామాల ప్రజలు మానేరుకు వెళ్ళవద్దని, పశువులను కూడా మానేరు వాగుపై తీసుకు వెళ్ల వద్దని హెచ్చరికలు సహితం జారీ చేసినట్లు తెలుస్తుంది. ఇంకా వర్షాలు ఇలానే విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మానేరులో ఎక్కువగా నీరు ప్రవహిస్తుండటంతో ఓడేడ్ గర్మిళ్లపల్లి మధ్య మానేరుపై రాకపోకలు నిలిచాయి.

## మెస్ చార్జీలు పెంచాలి



**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి :** ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ హాస్టల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు బాలికలకు పెంచాలని ఎఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య హాస్టల్లను సందర్శించారు. అనంతరం వారి సమస్యలు తెలుసుకుని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ 25 నుండి 30రూపాయలు చెల్లించడం లేదని, నేరస్థులకు జైల్లో ఉన్న వారికి హాస్టల్లో ఉన్న విద్యార్థుల కంటే ప్రభుత్వం మెను ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ విద్యార్థినికి రోజుకు 100 రూపాయలు, కాస్మోటిక్ చార్జీలు 200ల రూపాయలు ఇవ్వాలని, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ ఇవ్వాలని, 7 నుండి 10వ తరగతి వరకు ట్యూషన్ నియమించాలని, యూనిఫాం సంవత్సరానికి 4 జతలు అందించాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎఐఎస్ఎఫ్ పి.శివప్రసాద్, రణధీర్, సంపత్, విద్యార్థులు రాజామణి, రజిని, సౌమ్య, సునీత, అనిత, లావణ్య, రజిని, స్వప్న, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన జుక్కల్ సొసైటీ చైర్మన్



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** జుక్కల్ మండల ప్రాథమిక వ్యవసయ సహకార సంఘం చైర్మెన్ శివానంద్ బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జుక్కల్ మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు హంగర్గ మాజీ ఎంపీటీసీ నాగనాథ్, బాలాజీపటేల్, శంకర్, రాజు, తుకారాం, ఎన్.రాజులు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం శివానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, 6 గ్యారెంటీలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం అని నమ్మి కాంగ్రెస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్తారం మండల పరిధిలో 1616 మంది రైతులకు లబ్ధి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పరిధిలోని గ్రామాల రైతులకు మొదటి విడత లక్ష రూపాయల రుణమాఫీ ద్వారా మొదటి విడుతలో భాగంగా ముత్తారంలో 107 మంది రైతులకు , ఓడేడ్ 1503 మంది రైతులు,పారుపల్లి 202, శాత్రాజుపల్లి 52 ,అడవి శ్రీరాంపూర్ 258 ,ఇప్పలపల్లి 107, ఖమ్మంపల్లి 195, దర్యాపూర్ 85 ,కేషన్ పల్లి 92 ,మచ్చుపేట 54, లక్కారం 90 మైదంబండ 124,పోతారం 49 సర్వారం 26 శుక్రవారం పేట 22, మొత్తం 1616 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అని మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు ముత్తారం మండలం కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో గురువారం నిర్వహించే కార్యక్రమానికి రైతులు 3 గంటలకు హాజరు కావాలని కోరారు.

## పట్టుబడిన నాటు సారా



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి :** నాటు సారా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి జ్యోతి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల పరిధిలో గల ఖైరిగూడ, చుట్టు పక్కల గ్రామాలకు నాటు సార రవాణా జరుగుతుందని సమాచారం మేరకు ప్రొహిబిషన్ ఇన్స్‌పెక్టర్ దీపక్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. తనిఖీలు చేస్తున్న సమయంలో రెండు ద్విచక్ర వాహనాలలో 20 లీటర్ల నాటుసారా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన వారిలో లేవుద్యా రామ్ కుమార్ వద్ద (టిఎస్ 20 సి 5727), అజ్మీరా సీతారామ్ వద్ద (టిఎస్ 20 ఎ 5758) గల వాహనం జప్తు చేసి ఇద్దరిపై కేసులు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు. నాటు సార రవాణా, తయారీ చట్ట విరుద్ధం అని, గుడుంబా, అక్రమ మద్యం గురించిన సమాచారం తెలిస్తే పోలీసులకు, ఆబ్కారీ శాఖ అధికారులకు తెలిజేయగలరని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ రమేశ్, హెడ్ కాన్స్టేబుల్, సిబ్బంది లక్ష్మణ్, సురేష్, ధను పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు

**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మొహర్రం వేడుకలు బుధవారం మండలంలోని ఆయా గ్రామాలో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో పీర్లను కన్నుల పండువగా ఊరేగించారు. పీర్లను తిలకించేందుకు యువతీ, యువకులు తరలివచ్చారు. పలు గ్రామాల్లో పీర్లను ప్రతిష్ఠించిన బంగ్లాల వద్దకు వచ్చి మహిళలు మొక్కలను చెల్లించుకున్నారు. ఓహో జంబియా... ఓలంపల్లి జంబియా అంటూ డప్పు చప్పుల్ల మధ్య దూలో ఆడుతూ గ్రామాల వాసులు సందడి చేస్తూ ఆలరించారు. ఒక పక్క తొలి ఏకాదశి, మరో పక్క మొహర్రం వేడుకల నేపథ్యంలో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. మొహర్రం ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘట నలు తలెత్తకుండా పోలీసులు పర్యవేక్షించారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా వద్ద నూతనంగా వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం ప్రారంభోత్సవనికి బుధ వారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జండా ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వనికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారనికి కృషి చేయాలని, పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలనే ధ్యేయంగా ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తిలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో రెండుసార్లు గెలిచినా కేవలం రూ. 28 వేల కోట్లు రుణమాఫీ చేసింది. 1 లక్ష రుణా మాఫీ చేస్తాం అని వారు 2014లో రూ.16 వేల కోట్లు మాఫీ చేసింది. 2018లో దాదాపు రూ.12 వేల కోట్లు మాఫీ చేసింది. 8759 కోట్లు 12 లక్షల మంది రైతులకు రుణాలను ఎగ్గొట్టింది. ఈ విషయాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన తిలిపారు. మనం అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తున్నాం. దీని ద్వారా 31 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోవడంతో బిజెపి దాని స్థానాన్ని ఆక్రమించాలని చూస్తుంది. గతంలో వారు గుట్టలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు బంధు ఇచ్చారని కానీ ఇప్పుడు నిజమైన రైతులకు ఇస్తాం, దానికోసం రాష్ట్రప్రభుత్వం కమిటీ వేసిందని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వారికి అందుబాటులో ఉంటూ రానున్న ఎన్నికల్లో ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా కౌన్సిలర్లుగా జడ్పీ చైర్మన్గా, మున్సిపల్ చైర్మన్గా ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలిచే విధంగా ప్రజల అభిమానాన్ని చురగొనే విధంగా పనిచేయాలని ఆయన తిలిపారు. రానున్న రోజుల్లో ప్రతి ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కష్టపడి పనిచేయాలని, నియామకల్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అవకాశలు ఉంటాయని ఆయన తిలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండలాధ్యక్షుడు వకలాభరణం శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్.**

తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామిని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యలు ఆది శ్రీనివాస్ గారు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య చిలుక రమేష్, కనికరపు రాకేష్, పులి రాంబాబు గౌడ్, నామాల లక్ష్మీ రాజం, తుమ్ మధు, గూడూరి మధు, పాత సత్యలక్ష్మి, కదిరి రాజ్ కుమార్, పుల్కం రాజు, కోలకాని రాజు, తోట రాజు, నాగుల విష్ణు, తోటలహరి, తాటి కొండ వాణి, గుర్రం తిరుపతి, అక్కనపెల్లి నరేష్, అంబాటి చందు, నేరెళ్ల శ్రీధర్, పోతుగంటి వెంకన్న, పల్లపు రాజేందర్ తదితరులుఉన్నారు.

# ప్రజలను చైతన్య పరచాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/అదిలాబాద్/నిర్మల్ :** హైదరాబాదులో బండ్లగూడ నాగోల్‌లో గల నవచేతన విజ్ఞాన సమితి హాలో అదిలాబాద్ జిల్లా సిపిఐ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర తెలంగాణ కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమిని సాంబశివరావు, పల్లా వెంకట్ రెడ్డి, చాడ వెంకట రెడ్డి, అజీజ్ పాషా, కలవైన శంకర్, ఈ సమావేశానికి హాజరైనారు. ఆదిలాబాద్ జిల్లా నుండి సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతంతో ప్రజలకు న్యాయం జరుగుతుందని అందుకే ప్రజలను చైతన్యం చేయాలని ప్రజాసంఘాల నిర్మాణం విద్యార్థి యువజన మహిళా సంఘాలు కార్మిక సంఘాలు కార్మిక సంఘాలు వివిధ సంఘాలను బలోపేతం చేసి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని పార్టీలో నాయకులు క్రమశిక్షణ తోటి పనిచేయాలని అందరు కలిసి పని చేసిస్తే తప్ప కమ్యూనిస్టు పార్టీ ముందుకు పోలేదని కష్ట సుఖాలు కమ్యూనిస్టులు పోరాటం వారికే ఎదురైతే అని ఎదురీత ఇది ముందుకువటానికి ఎదురు కేంద్ర ప్రభుత్వాలపై ఒక క్రమ పద్ధతితో పోరాటం చేయాలని ముందు సాగాలని ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నలిని రెడ్డి,అదిలాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటల రాములు,భరతాల గోవర్ధన్,గడ్డం భూపతి రెడ్డి కే.గోదావరి మరికొందరు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# రైతు వేదికల్లో మాఫీ కార్యక్రమాలు

### వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రూ. లక్ష లోపు రుణాలు 23,779 రైతులకు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఈ క్రింది రైతు వేదికల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని పేర్కొన్నారు. వేములవాడ మండలం మారపాక, చందుర్తి, బోయినపల్లి మండలం కొదురుపాక, కోనరావుపేట మండలం నిజామాబాద్, వేములవాడ అర్బన్ మండలం హన్మాజీపేట, తంగళ్ళపల్లి మండలం తాడూరు, ముస్తాబాద్ మండలం బదనకల్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, ఇల్లంతకుంట, వీర్నపల్లి, రుద్రంగి రైతు వేదికల్లో కార్యక్రమాన్ని చేపట్టనున్నామని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతు వేదికలు, గ్రామపంచాయతీ భవనాల వద్ద రైతుల రుణ మాఫీ వివరాల జాబితా ప్రదర్శించాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతు రుణమాఫీపై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు సందేశం ఇవ్వనున్నారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. రైతు వేదికల వద్ద నిర్వహించనున్న కార్యక్రమాలకు రైతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతిని కాపాడే బాధ్యత అందరిది

### ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ప్రజాపక్షం/తలమడుగు :** మండలంలోని సాయి లింగి గ్రామంలో నూతనంగా నిర్మించిన సవారీ బంగ్లా షెడ్డును ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిధిగా హాజరయి ప్రారంభించారు. మోహర్రం పండుగ సందర్భంగా ఊరంతా చల్లని వాతవరణం నెలకొంది.అనంతరం హోసేన్ పీరీలను బోథ్ ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం గిరిగాం గ్రామానికి చెందిన డి.సమీక్ష కు రూ.8000 విద్యారాణి రూ.5000 లకు ముఖ్యమంతి సహాయనిధి చెక్కులను అందజేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామంలోని పలు యూత్ సభ్యులు, పలు కమిటీలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లింగి గ్రామానికి విచ్చేసి మోహర్రం రోజునే షెడ్డు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మన సంస్కృతిని కాపాడే బాద్యత మనందరిపై ఉందని అన్నారు. ఏ పండుగ అయిన అందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్,మండల కన్వీనర్ తోట వెంకటేష్,మండల ఉపాధ్యక్షుడు మగ్గిడి ప్రకాష్,యువ నాయకులు పిడుగు అభిరాం రెడ్డి,మాదూరి రామాకాంత్,బీసీ మండల అధ్యక్షుడు రవికాంత్ యాదవ్ మాజీ సర్పంచ్ పొచ్చన్న,తోట ప్రమోద్,తోట చంద్రకాంత్,రాజేందర్,రాగి రామ్ కిషన్,ద్యావరీ పోచన్న రాంబాయి.సునీత రెడ్డి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పరిశుభ్రంగా ఆసుపత్రి ప్రాంగణం

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లా ఆసుపత్రి ప్రాంగణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆస్పత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్, ఫార్మసీ విభాగం, కంటి వైద్య విభాగం, దంత వైద్య విభాగం, టాయిలెట్లు, జనరల్ వార్డ్‌లను కలెక్టర్ పూర్తి స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే తాత్కాలిక ప్రాతిపదికన నియామకం చేసేందుకు ఫైల్ పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆసుపత్రి పారిశుధ్యం అంశంలో కొంత అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్. రెగ్యులర్‌గా టాయిలెట్లను శుభ్రం చేయాలని, ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైయినేజిలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత ఇంజనీర్లకు తెలియజేసి మరమ్మత్తు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి పారిశుధ్య కాంట్రాక్టర్ కు వెంటనే మెమో జారీ చేయాలని, పారిశుధ్య కార్మికులు రెగ్యులర్‌గా వచ్చి ఆస్పత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేయని పక్షంలో వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి ఆపరేషన్ విభాగంలో అవసరమైన ఆప్తమాలజిస్ట్ మైక్రోస్కోప్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో ఇద్దరు దంత వైద్యులు అందుబాటులో ఉన్నందున జిల్లా ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్య సేవలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతు వేదికలు సంబరాలకు ముస్తాబవుతున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో లక్షరూ.ల లోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు, రైతు వేదికలను ముస్తాబు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రైతులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారని ప్రణవ్ అన్నారు. రైతు ఉత్సవాల సంబరాల భాగంగా రైతులకు కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేస్తారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతు వేదికలకు వచ్చిన రైతులతో రుణమాఫీ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాల కార్మికుల నిరసన

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలోగల గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న కార్మికులు బుధవారం తమ సమస్యలకు నిరసనగా స్థానిక బస్టాండ్ ముందు ఊరేగింపు, ధర్నా చేశారు. గత నాలుగు నెలల నుంచి కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని కాంట్రాక్టర్ చెబుతున్నాడని అందుకే ఈ నిరసన చేపట్టినట్టు వారు తెలిపారు. సమస్య పరిష్కారమయ్యేంత వరకు కార్యక్రమం కొనసాగుతుందని వారు చెప్పారు. ఇతర సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు.

# పొద్దుగాలనే షురూ

### పట్టణాలు, పల్లెల్లో ఎక్కడ చూసినా ఓపెన్ డ్రింకింగులే దర్శనం

### అవినీతి గంతలు కట్టుకున్న జగిత్యాల మండల పోలీసు అధికారయంత్రాంగం



**ప్రజాపక్షం/ జగిత్యాల రూరల్ :** జగిత్యాల మండలం పరిధిలోని మద్యం దుకాణాల్లో ఎక్కువ శాతం మద్యం షాపులలో మద్యం సేవించేందుకు అనుమతులు లేకపోవడంతో రోడ్ల వెంబడి, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో సూర్యోదయం నుంచే ఎక్కడంటే అక్కడే మందుబాబుల సిట్టింగులు కనిపిస్తున్నాయి. పట్టణాలు, పల్లెల్లో అనే తేడా లేకుండా మందుబాబుల సిట్టింగులు వేస్తున్నారు. జగిత్యాల రూరల్, అర్బన్ మండలంలోని ఎక్కువ మద్యం దుకాణాలలో గతంలో మద్యం సేవించేందుకు మద్యం షాప్ పక్కన పర్మిట్ రూమ్స్ ఉండేవి వాటిలో మద్యం సేవించేవాళ్ళంతా ప్రస్తుతం బైట సిట్టింగులకు అలవాటు పడుతున్నారు. మందుబాబులకు అడ్డలుగా పొలాలు, ఖాళీ స్థలాలు, రోడ్డు సైడ్ స్థలాలలో దర్జాగా మద్యం సేవిస్తున్నారు.

**మందుబాబులకు అడ్డలుగా పొలాలు, ఖాళీ స్థలాలు, రోడ్డు సైడ్ స్థలాలు**

గతంలో గుట్టుగా తాగే మద్యం ప్రస్తుతాకలంలో రోడ్డెక్కుతోంది. బైపాస్ రో డ్డు, కేజీ రోడ్డుతో పాటు, గ్రామాలకు వెళ్ళే రోడ్లు, అడ్డ రోడ్లులలో, పొలాల్లోకి వెళ్లే రోడ్లను, కాలువల పక్కన, వంతెనల పక్కన ఇలా అన్ని ప్రదేశాల్లోనూ మందుబాబులే దర్శనమిస్తున్నారు. బహిరంగ ప్రదేశాలలో అక్కడా ఇక్కడా అన్న తేడా లేకుండా మందుబాబులు విచ్చలవిడిగా గ్లాసులు, బాటిళ్లు పెట్టేందుకు కొంచెం స్థలం కనిపిస్తే చాలు ఒక్క టీం కాదు పక్క పక్కనే చాలా టీంలు కలిసి ఆ ప్రాంతను ఓ మినీ బార్‌గా తయారు చేస్తున్నారని తెలిసింది. జగిత్యాల మండల పోలిసు అధికారులు బహిరంగంగా మద్యం సేవించే వారికీ చర్యలు తప్పవని చెప్పిన మాటలకు కాలం చెల్లినట్టు ఉందని పలువురు అరోపణలు చేస్తున్నారు. పొలాలలోనే మద్యం సేవిస్తూ మద్యం సీసాలను పగలగొడుతున్నారని రైతులు, మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మందుబాబులు బహిరంగ మద్యపానంతో రెచ్చిపోతున్నా ఘటనలు జగిత్యాల మండల వ్యాప్తంగా దర్శనమిస్తున్నాయి. వైన్ షాపులలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యాన్ని కొని రోడ్లపైనే బహిరంగంగా తాగే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. బహిరంగంగా మద్యం తాగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై జగిత్యాల మండలం పోలీసు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు కూడగట్టుకుంటున్నారటా...? ప్రస్తుతం రోడ్లవెంటే పని కానిచ్చేస్తున్నా వారు పోలిసు అధికారుల కంట పడినా అవినీతితో చేతులు తడుపుకొని, కొన్నిసార్లు మందు బాటిల్స్ తీసుకొని పోయినదాఖలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరికొందరు చీకటి పడితే ప్రభుత్వ కార్యాలయల ఆవరణలను మద్యం సేవించడం కోసం వినియోగిస్తున్నారు సమాచారం.

**అవినీతి గంతలు కట్టుకున్న జగిత్యాల మండల పోలీసు అధికారయంత్రాంగం**



జగిత్యాల మండల పరిధిలో మద్యం షాపులలో మద్యం తీసుకొని చుట్టూ పలు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం పరిపాటిగా అవుతుందని జగిత్యాల మండలం పోలీసు అధికారులు అవినితి గంతలు కట్టుకున్నారనే విమర్శలు పట్టణాలు, పల్లెల నుంచి వినిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మద్యం తాగినా చోటనే సీసాలను పగుల కొడుతుండటంతో ఆయా ప్రాంతాల్లోని రైతులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందనీ అంటున్నారు. పోలీసుల తనిఖీలు తూతూ మంత్రంగా నెల చివర్లో నిర్వహిస్తూ ఓపెన్ డ్రింకింగ్ కేసులు కంటపడితే చేతులు తాడుపుకోవడానికే సరిపోతుందని, తక్కువ శాతం కేసులు నమోదు చేస్తుంటే మందుబాబులలో మార్పు ఏ విధంగా వస్తుందో జగిత్యాల మండల పోలీసు ఉన్నతాధికారులు చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఇకనైనా జగిత్యాల మండల పోలీసు ఉన్నతాధికారులు స్పందించి క్రింది స్థాయి అధికారులను మందలించి మార్గనిర్దేశం చేయాలని పట్టణాల, పల్లెల ప్రజలు తరుపున ప్రజాపక్షం దినపత్రిక కోరుతుంది.

# రేపు రైతుభరోసాపై జిల్లా స్థాయి రైతుల సమావేశం

### కాబినెట్, సబ్ కమిటీ మంత్రుల రాక

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రైతు భరోసా పథకం అమలుపై రైతుల వద్ద నుంచి అభిప్రాయాలు, సూచనలు తీసుకొనుటకు గాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రైతుల సమావేశాన్ని ఈ నెల 19న ఉదయం 10.30 గంటలకు కరీంనగర్‌లోని బొమ్మకల్ బైపాస్ రోడ్డులో గల వి కన్వెన్షన్‌లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతు భరోసాపై కాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, సభ్యులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ హౌజింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా జిల్లా ఇంచార్జి మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని పేర్కొన్నారు. వీరితో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి చర్చ ద్వారా అభిప్రాయ సేకరణ చేసి రైతు భరోసా పథకం లబ్ధిని అర్హులైన రైతులు పొందే విధంగా సూచనలు, సలహాలు తీసుకుని వాటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించబడుతుందని తెలిపారు.

## బైంసా పట్టణంలో ఏకలవ్య జయంతి

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని నర్సింహానగర్ లో ఎరుకల సంఘం అధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏకలవ్యుణి జయంతిని పురస్కరించుకొని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని జెండా ఆవిష్కరించి, ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా నాయకులు నారాయణ మాట్లాడుతూ ఎరుకల సమాజంపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. కుల వృత్తి అంతరించి పోతున్న కాలంలో పనులు లేక చాలా ఇబ్బందిపడాల్సి వస్తుంది. వెంటే ఉపాధి అవకాశాలు కల్పించి, అదేవిధంగా విగ్రహ ఏర్పాటు, సంఘ భవనం నిర్మాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ల కోసం సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. జన సేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సంకేట మహేష్ బాబు ఏకలవ్యుడి చరిత్రను కొనియాడారు. స్థానిక ప్రజా ప్రతినిధులు,సోలంకే భీమ్ రావు జెడ్పీటీసీ,తెలంగాణ జెవిసి చైర్మన్ ముష్కం రామ కృష్ణ గౌడ్,ఆర్.ఎస్.ఎస్ సంఘ్ నాయకులు దామోదర్,వేణు కౌన్సిలర్ తోట విజయ్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్,టౌన్ అధ్యక్షుడు మల్లేష్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ,షేర్ల పోశెట్టి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.